




# అక్షర రేఖ

తెలుగు దినపత్రిక

Simultaneously Published from Adilabad

RNI NO. TELTEL /2012/44706

గురువారం 30 అక్టోబర్ 2025 | Akshara Rekha Telugu Daily | వెల : రూ.2/- | సంపుటి : 13 | సంపుటి : 313 | పేజీలు : 8


# ఏకధాటి వాన



- దిశ మార్చుకుని.. రాష్ట్రంపై విరుచుకుపడిన మొంథా తుపాను
- ఉమ్మడి వరంగల్, నల్గొండ, మహబూబ్‌నగర్‌లలో కుంభవృష్టి
- హనుమకొండ జిల్లా భీమదేవరపల్లిలో రికార్డు స్థాయిలో 41.2 సెం.మీ.
- జంట నగరాలనూ ముంచెత్తిన వర్షం.. అనేక జిల్లాల్లో కూలిన ఇళ్లు.. చెట్లు..
- ఒకరి మృతి... మరొకరి గల్లంతు .. పలు జిల్లాల్లో విద్యా సంస్థలకు సెలవు
- నీట మునిగిన పంటలు ధాన్యాన్ని ముంచెత్తిన నీరు.. అన్నదాత కంట కన్నీరు
- స్టేషన్లలో నిలిచిన రైళ్లు.. దారి మళ్లింపు.. నేడు పలు జిల్లాలకు రెడ్ ఎలర్ట్

హైదరాబాద్

ఊహించని రీతిలో తీవ్ర తుపాను మొంథా తెలంగాణపై విరుచుకుపడింది. ఏకధాటి భారీ వర్షాలతో ఉత్తర, దక్షిణ తెలంగాణ జిల్లాలను అతలాకుతలం చేసింది. చాలా జిల్లాల్లో మంగళవారం రాత్రి నుంచి బుధవారం సాయంత్రం వరకు వదలకుండా వర్షం కురుస్తూనే ఉంది. వాగులు, ఊళ్లు ఒక్కటయ్యాయి. రహదారులు ఏరులయ్యాయి. కొన్ని జిల్లాల్లో వాహనాలు కొట్టుకుపోయాయి. ఇళ్లు, చెట్లు కూలిపోయాయి. కొన్ని చోట్ల - మిగతా2లో



## ఓట్ల కోసం మోదీ దేనికైనా రెడీ



- బిహార్ ప్రచార సభల్లో రాహుల్ విమర్శ
- ‘ఛఠ్ పూజ నిర్వహించేందుకు మోదీ యమునా నదీ స్నానానికి వెళ్తున్నారంటూ జరిగిన డ్రామాను చూసే ఉంటారు.
- ‘ఛఠ్ పూజ నిర్వహించేందుకు మోదీ యమునా నదీ స్నానానికి వెళ్తున్నారంటూ జరిగిన డ్రామాను చూసే ఉంటారు.



## తనయుల కోసం సోనియా, లాలూ ఆరాటం

- ప్రధాని, బిహార్ సీఎం పదవులపై వారి కళ్లు
- ఆ రెండూ ఖాళీగా లేవు
- దాణా, తారు, ఉద్యోగాల కుంభకోణంలో లాలూప్రసాద్ ఉన్నారు
- కేంద్ర హోం మంత్రి అమిత్ షా

## రఫేల్‌లో రాష్ట్రపతి గగన విహారం

- హరియాణాలోని అంబాలాలో ఉన్న భారత వాయుసేన (ఐఏఎఫ్) స్థావరం నుంచి ఈ యుద్ధ విమానంలో నింగిలోకి దూసుకెళ్లిన ఆమె
- దాదాపు 30 నిమిషాల్లో 200 కిలోమీటర్ల మేర దూరం ప్రయాణించారు.
- వాయుసేనకు చెందిన రెండు వేర్వేరు యుద్ధ విమానాల్లో ప్రయాణించిన తొలి రాష్ట్రపతిగా ముర్ము చరిత్ర సృష్టించారు.

# రైతులకు నష్టం జరగొద్దు

- మొంథా తుపాను నేపథ్యంలో అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం
- పత్తి, ధాన్యం విక్రయ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలి
- రైలు ప్రయాణికులకు ఇబ్బందుల్లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి
- హైదరాబాద్, ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్లగొండ జిల్లాల్లో అధిక ప్రభావం
- అధికారులు అప్రమత్తంగా ఉండాలి.. క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలి



హైదరాబాద్

మొంథా తుపాను ప్రభావంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను బుధవారం ఆరా తీశారు. వరి కోతల సమయం,.. పలుచోట్ల కళ్లాల్లో ధాన్యం ఆరబోసిన నేపథ్యంలో ఎటువంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లోనూ తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. మొంథా ప్రభావం ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్లగొండ జిల్లాల్లో అధికంగా ఉండటం.. హైదరాబాద్ సహా ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తుండటంతో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సీఎం నిర్దేశించారు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ జంక్షన్‌లో గోల్కొండ ఎక్స్‌ప్రెస్, గుండ్రాతిమడుగు స్టేషన్‌లో కోణార్క్ ఎక్స్‌ప్రెస్ నిలిచిపోవడం.. పలు రైళ్లను దక్షిణ మధ్య రైల్వే అధికారులు దారి మళ్లించిన నేపథ్యంలో ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని చెప్పారు. మొంథా ప్రభావం ఎక్కువగా ఉన్న జిల్లాల్లో ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు సమన్వయం చేసుకోవాలని.. జిల్లా కలెక్టర్లు మార్గదర్శకత్వం వహించాలని సూచించారు. వాగులు, - మిగతా2లో

# మంత్రివర్గంలోకి అజారుద్దీన్



- రేపు గవర్నర్ సమక్షంలో ప్రమాణ స్వీకారం
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఎఫెక్ట్!
- మైనారిటీ సంక్షేమం, మరో శాఖ అప్పగించే అవకాశం
- మరో రెండు మంత్రి పదవులు డిసెంబర్లో భర్తీ!
- ప్రస్తుతం ఏ చట్టసభలోనూ సభ్యుడు కాని అజారుద్దీన్
- 6 నెలల్లో అసెంబ్లీ లేదా మండలి సభ్యత్వం తప్పనిసరి
- సీఎంను కలిసిన పలు మైనారిటీ సంఘాల నేతలు
- ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నట్టు ప్రకటన

హైదరాబాద్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు అజారుద్దీన్‌కు కలిసివచ్చింది. అనుకున్న దానికంటే ముందుగానే ఆయనను మంత్రి పదవి వరించింది. రాజ్‌భవన్‌లో శుక్రవారం ఉదయం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అజారుద్దీన్‌తో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఇతర మంత్రులు పాల్గొంటారు. అజారుద్దీన్‌కు మైనార్టీ సంక్షేమంతోపాటుగా మరో శాఖను అప్పగించనున్నట్టు చెబుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో - మిగతా2లో

# క్యాంపులతో ఖతం



- మొదట్లో మావోయిస్టుల ఉచ్చులో చిక్కుకున్న జవాన్లు
- ఆపై క్యాంప్‌ల వ్యూహంతో భద్రతా బలగాలకు అడవిపై పట్టు
- ఈ క్రమంలోనే అనివార్యంగా లొంగుబాట్లు

భద్రాద్రి కొత్తగూడెం

పెరిగిన నిర్బంధం..సహకరించని ఆరోగ్యం కారణంగా ప్రజాస్వామ్యయుత పోరాటానికే పరిమితం అవుతున్నట్టు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు చంద్రన్న లొంగుబాటు సందర్భంగా చెప్పారు. ఒకప్పుడు మావోయిస్టుల కంచుకోటగా ఉన్న దండకారణ్యంలో ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. అందుకే అన్నలు - మిగతా2లో

# ప్రగల్లపాటి కనకరాజుకు విద్యా విభాగంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వారిచే జీవిత సాఫల్య పురస్కారం

**జగిత్యాల, అక్టోబర్ 29, అక్షర రేఖ న్యూస్** మానవ సేవతో పాటు విద్యా అభివృద్ధి రంగంలో విశిష్ట కృషికి గుర్తింపుగా పుదుచ్చేరిలో ఘనంగా జరిగిన అవార్డు వేడుక తరువాత జగిత్యాల కు విచ్చేసిన సందర్భంలో ప్రముఖ విద్య వేత డాక్టర్ గంప విజయ్ కుమార్ వారికి స్వాగతం పలికారు తరువాత వారిని ఘనంగా సన్మానించారు గంప విజయ్ కుమార్ మాట్లాడుతూ వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో పుదుచ్చేరిలో నిర్వహించబడిన లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డ్స్ ఫంక్షన్‌లో ప్రముఖ విద్యా మరియు సేవామూర్తి ప్రగల్లపాటి కనకరాజు విద్యా విభాగంలో జీవిత సాఫల్య పురస్కారం అందుకున్నారు. ఈ ఘన సమారోహం సమాజ సేవ, విద్యా సేవా స్ఫూర్తి, వాసవి ధర్మతత్త్వాల సమ్మేళనంగా నిలిచింది అని అన్నారు ఈ కార్యక్రమానికి పుదుచ్చేరి రాష్ట్ర ముఖ్యమంత్రి థిరు ఎన్. రంగస్వామి ముఖ్య అతిథిగా హాజరై అవార్డును స్వయంగా ప్రదానం చేశారు. ఆయన మాట్లాడుతూ "విద్యా విభాగంలో ప్రగల్లపాటి కనకరాజు సేవలు వాసవి తత్త్వానికి ప్రతిరూపం. విద్యారంగం ద్వారా సమాజ నిర్మాణానికి సేవ చేసిన వీరి కృషి ప్రశంసనీయమైంది" అన్నారు. పుదుచ్చేరి పబ్లిక్ వర్క్స్ శాఖ మంత్రి థిరు కె. లక్ష్మీనారాయణన్ గౌరవ అతిథిగా హాజరై "విద్య అంటే కేవలం పాఠశాలలకే పరిమితం కాదు, అది వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే శక్తి. ఆ శక్తిని సమాజ సేవలో మలచిన వ్యక్తి ప్రగల్లపాటి కనకరాజు" అని అన్నారు. ఈ వేడుకకు వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు విఎన్. డైమండ్ కేజీసీఎఫ్ ఎరుకుల్ల రామకృష్ణ అధ్యక్షత వహించి మాట్లాడుతూ "విద్యా విభాగంలో సేవ చేయడం అంటే భవిష్యత్ తరాలకు వెలుగు పంచడం. కనకరాజు ఆ వెలుగు ప్రసారకులు. వాసవి మాత ధర్మ బోధనలతో ఆయన నడిపిన సేవా యాత్ర అందరికీ ఆదర్శం" అన్నారు. ఈ కార్యక్రమంలో విఎన్. సేవా సంకల్ప కేజీసీఎఫ్ సిద్ధ సూర్య ప్రకాశరావు (అంతర్జాతీయ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్), విఎన్. ప్రతిభా సంకల్ప కేజీసీఎఫ్ గర్లపాటి శ్రీనివాసులు (అంతర్జాతీయ కార్యదర్శిపరిపాలన), విఎన్. ప్రొఫ్. ప్రతిభా సంకల్ప కేజీసీఎఫ్ బోడ సాయి సూర్యప్రకాశ్ (అంతర్జాతీయ కార్యదర్శి సేవలు), విఎన్. విద్యా సంకల్ప కేజీసీఎఫ్ సుజాతా రమేష్ బాబు (అంతర్జాతీయ ఖజానాదారు 2025), విఎన్. సిల్వర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే అవార్డుల కమిటీ అధ్యక్షుడు విఎన్. డైమండ్ కాదవెందీ శ్రీనివాస్ కూడా హాజరై అవార్డు గ్రహీతకు అభినందనలు తెలిపారు. అవార్డును స్వీకరించిన అనంతరం ప్రగల్లపాటి కనకరాజు మాట్లాడుతూ "ఈ గౌరవం నాకు లభించిందంటే అది నా వ్యక్తిగత విజయమే కాదు, వాసవి మాత ఆశీస్సులతో విద్యారంగంలో సేవ చేస్తున్న ప్రతి వాసవియనుడి కృషికి గుర్తింపు. విద్యే సేవకు ప్రథమ పునాది. విద్య ద్వారా మనిషి మారితే సమాజం మారుతుంది. సేవే మన పూజ, ధర్మమే మన దారి" అని అన్నారు. వాసవి



క్లబ్స్ సభ్యులు, విశిష్ట అతిథులు, సేవాస్ఫూర్తి గల వాసవియన్లు పాల్గొన్న ఈ వేడుకలో విద్యా, సేవా విలువల సమ్మేళనం సజీవంగా ప్రతిఫలించింది. పుష్పాలతో అలంకరించిన వేదికలో వాసవి మాత తత్త్వ స్ఫూర్తి ప్రతిధ్వనించింది. ఈ పురస్కారం ప్రగల్లపాటి కనకరాజు గారి జీవితానికి కొత్త వెలుగు, నూతన ప్రేరణను అందించింది. విద్యా సేవా రంగంలో ఆయన కృషి యువతకు మార్గదర్శిగా నిలుస్తోంది. వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో విద్యా మరియు సేవా విభాగాల్లో అచంచలంగా కృషి చేస్తున్న ఇలాంటి మహనీయుల గుర్తింపే వాసవి ఉద్యమానికి బలం, సమాజానికి దిశ.

## జనజీవనానికి ఆటంకాలు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలి.

రెవెన్యూ యంత్రాంగాన్ని ఆదేశించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ అక్టోబర్ 29** భారీ వర్షాల వల్ల జనజీవనానికి ఆటంకాలు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని రెవెన్యూ, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అధికారులను ఆదేశించారు. ?? రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వల్ల ఎలాంటి ఆస్తి నష్టం, ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాగల 24 గంటల్లో అదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి, సిద్ధిపేట, ఉమ్మడి వరంగల్, యాదాద్రి భువనగిరి, మెదక్, మేడ్చల్, పెద్దపల్లి జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రెవెన్యూ యంత్రాంగం పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. తుఫాన్ వల్ల తెలంగాణ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలపై బుధవారం నాడు రెవెన్యూ విపత్తుల నిర్వహణ అధికారులతో మంత్రి సమీక్షించారు. ?? భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో పరిస్థితి గురించి మంత్రి ఆరా తీశారు. ?? లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ సంబంధిత చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. ?? విద్యుత్తు, పంచాయతీ రాజ్, ఆర్ బి తదితర విభాగాలతో రెవెన్యూ యంత్రాంగం సమన్వయం చేసుకోవాలని సూచించారు. ?? వాగులు, కాల్వలు, చెరువుల దగ్గర పోలీసులతో పర్యవేక్షించాలని, స్థానిక అధికారులు అత్యవసర సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ?? ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రాణనష్టం లేకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని మంత్రి పొంగులేటి సూచించారు

## రహదారుల వద్ద అలర్ట్ గా ఉండాలి

వర్షపు నీరు ఆగకుండా వెంటనే చర్యలు

రవాణా పరం గా ఇబ్బందులు రావద్దు

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ జిల్లా/ అక్షర రేఖ) అక్టోబర్:**29 జిల్లా ప్రతినిధి రసమల్ల మల్లేష్ భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో... ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సంబంధిత అధికారులు అప్రమత్తం గా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు వాతావరణ శాఖ జిల్లా కి రెడ్ అలర్ట్ ప్రకటించిన నేపథ్యంలో....జిల్లా లోని పలు ప్రాంతాలను బుధవారం కలెక్టర్ క్షేత్ర స్థాయి లో పరిశీలించారు హన్మకొండ - హైదరాబాద్ హై వే మార్గం లో గల రఘునాథ్ పల్లి బ్రిడ్జి వద్ద వర్షపు నీరు ను పరిశీలించి.... వాటిని ఎప్పటికప్పుడు తొలగిస్తూ ఉండాలని.. ఆగకుండా తగు చర్యలు తీసుకోని... రవాణా పరం గా ఇబ్బంది కలగకుండా చూడాలని.. పోలీస్, రెవిన్యూ, ఆర్ అండ్ బి తదితర శాఖ ల అధికారులను కలెక్టర్ ఆదేశించారు అలాగె జనగాం పట్టణం లో ఎక్కడ కుడా వర్షపు నీరు ఆగకుండా... ట్రాఫిక్ సమస్య తలెత్త కుండా తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ని కలెక్టర్ ఆదేశించారు ఈ కార్యక్రమం లో డీసీపీ రాజ మహేంద్ర నాయక్, తహసీల్దార్, జనగామ రూలర్ సిఐ ఎడవల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై దూదిమెట్ల నరేష్ యాదవ్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## మొంథా తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

:ఎస్సై శ్రీదేవి



**తరిగోప్పుల (అక్షర రేఖ) అక్టోబర్: 29** మొంథా తుఫాన్ పట్ల మండల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై శ్రీదేవి తెలిపారు . ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాలు ఉన్నందున రైతులు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు మండలం వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో తరిగొప్పుల మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దన్నారు. నీటి సమీపంలో ఉండే వంతెనలు, కట్టలు దాటవద్దని, జలపాతాలు, వాగులు, చెరువులకు వెళ్ళవద్దని, ఎలక్ట్రిక్ పోళ్లు,వైర్లను తాకవద్దని సూచించారు. పాత ఇళ్లల్లో ఉండకూడదని, తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. వాహనదారులు జాగ్రత్తలు పాటించాలని, రైతులు చెట్ల కింద, కరెంటు వైర్ల కింద ఉండొద్దని చెప్పారు. మొ థా తుఫాను ప్రభావంతో ప్రజలందరూ తప్పనిసరిగా అప్రమత్తంగా ఉండాలని ఎస్సై తెలిపారు.

# ప్రజలు జాగ్రత్త గా ఉండండి

అత్యవసరం అయితేనే బయటకు రావాలి

అధికారులు అందరు అప్రమత్తం గా ఉండండి

ఎలాంటి నష్టం రావద్దు

గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి

వరకు అందరూ డ్యూటీ లో ఉండాలి

సెలవులు రద్దు కంట్రోల్ రూమ్ ఏర్పాటు

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




**జనగామ జిల్లా/అక్షర రేఖ)అక్టోబర్:29:**జిల్లా ప్రతి నీది:రసమల్ల మల్లేష్ భారీ వర్షాల నేపథ్యంలో.....జిల్లా లో చేపట్టాలిసిన చర్యల గురించి... అదనపు కలెక్టర్ లు, డీసీపీ,ఆర్డీ వో లు, ఏసీపీ లు, మున్సిపల్ కమిషనర్ లు, అన్ని శాఖలకు చెందిన జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్షాల నేపథ్యంలో... ఎలాంటి జాగ్రత్త లు తీసుకోవాలో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ దిశా నిర్దేశం చేసారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... వర్షాల వల్ల ఎక్కడ కుడా ప్రాణ, ఆస్తి నష్టం కలగొద్దన్నారు లో లెవల్ కాజ్ వే ల వద్ద అధికారులు అప్రమత్తం గా ఉండాలని వాటి మీదుగా..ఎవరు దాటకుండా చూడాలన్నారు రెవిన్యూ, పోలీస్, ఇరిగేషన్ అధికారులు.. వాటర్ లెవల్ మానటరింగ్ చేస్తూ... పర్యవేక్షణ చేయాలన్నారు చేపల వేట కు కుడా ఎవరు వెళ్ళకూడదన్నారు మున్సిపాలిటీ లలో కుడా...లో లెవల్ కాలనీ లో తగు జాగ్రత్త లు తీసుకోవాలని.... శానిటేషన్ పనులు జరుగుతు ఉండాలని.. లోతట్టు ప్రాంతాల ఇళ్ల లోకి వాటర్ పోకుండా... ముందస్తు చర్యలు తీసుకువాలన్నారు శిలవస్థ భవనాల్లో ప్రజలు ఉండకుండా చూడాలని,ఆ చుట్టూ పక్కల కుడా ఎవరు వెళ్లకుండా అవగాహన పరచాలని...దగ్గర లో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు తెలియ జేయాలన్నారు వైద్య పరంగా కుడా అధికారులు అప్రమత్తం గా ఉండాలని, 24 గంటలు మెడికల్ అధికారులు ఆసుపత్రుల్లో అందుబాటులో ఉండాలన్నారు వచ్చే రెండు రోజుల వరకు ఎవరికి సెలవులు లేవని.... అందరూ అధికారులు అందుబాటులో ఉండాలన్నారు ఇరిగేషన్ కి సంబందించి...చెరువు లు నిండినట్లీయితే.. అవి తెగ కుండా పర్యవేక్షణ చేయాలనీ... విద్యుత్ కి సంబందించి.... ఏదైనా కరెంట్ పోల్, ట్రాన్స్ఫార్మర్ లు రిపేర్ వస్తే... శాఖ కి సంబందించిన వారే అట్టి మరమ్మత్తు లు చేపట్టాలన్నారు తాగు నీరు కలుషితం కాకుండా క్లోరినేషన్ చేస్తూ ఉండాలన్నారు వర్షాల నేపథ్యంలో... వరి కోత లు చేయకుండా.... రైతులకు అవగాహన కల్పించాలని... ఆల్రెడీ ఉన్న ధాన్యం తడవకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు అన్ని శాఖల అధికారులు సమన్వయ ముగా పని చేయాలనీ....క్షేత్ర స్థాయి లో ప్రతి శాఖ అధికారి అందుబాటులో ఉంటు... ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు వర్షం ఎక్కువ అవుతే..... అవసరమైన చోట ఆ ప్రాంత పాఠశాల కు మాత్రమే సెలవు ఇవ్వాలని... స్కూల్ కి వచ్చిన విద్యార్థులు జాగ్రత్త గా ఇంటికి వెళ్లేలా చూడాలన్నారు జిల్లాలో కొనసాగుతున్న వర్షాల నేపథ్యంలో... అత్యవసర పరిస్థితులు ఎదురైన వెంటనే స్పందించేందుకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ 24/7 పనిచేస్తుందని కలెక్టర్ తెలిపారు భారీ వర్షాల వల్ల వరదలు, ఇళ్లకు నష్టం, రహదారులు ధ్వంసం, చెట్లు కూలిపోవడం వంటి విపత్కర పరిస్థితులు ఎదురైన సందర్భంలో వెంటనే కంట్రోల్ రూమ్‌కు 9052308621 సమాచారం అందించాలాన్నారు అధికారులు వెంటనే చర్యలు తీసుకుంటారన్నారు

# అలంపూర్ ఆలయాల పవిత్రత, ప్రతిష్టను పెంచాలి


దేవదాయ శాఖ ఉన్నతాధికారులకు వినతి



**జోగులాంబ గద్వాల, అక్టోబర్ 29 (అక్షర రేఖ) :** అలంపూర్ ఆలయాల పవిత్రతను ప్రతిష్టను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి, ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ లకు బుధవారం అలంపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహేష్ గౌడ్, సతీష్ రెడ్డి, నాగశిరోమణిలు వినతి పత్రం అందజేశారు. ఆలయ ప్రతిష్ట ను కాపాడండి అంటూ కమిషనర్, ప్రిన్సిపాల్ సెక్రటరీ లకు మొరపెట్టుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏకైక శక్తిపీఠంగా పేరుగాంచిన శ్రీజోగులాంబ దేవి,బాల బ్రహ్మేశ్వర స్వామి, నవబ్రహ్మ ఆలయాలు మన నియోజకవర్గానికి ఆధ్యాత్మిక శోభను, రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చాయన్నారు. ఈ క్షేత్రం రోజురోజుకూ నిండు పున్నమిలా వెలుగొందాలని, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలవాలని భక్తులు, యాత్రికులు ఆశిస్తున్నారు. కానీ అందుకు విరుద్ధంగా జరుగుతోందని వారు వాపోయారు. ఇటీవల ఆలయ పరిపాలన, టెండర్ల నిర్వహణలో, కూరగాయల సరఫరా అంశంలో చోటుచేసుకున్న పరిణామాలు విచారకర మన్నారు. అనేక తప్పిదాల కారణంగా కులమత వివాదాల రూపంలో ఆలయాల గౌరవానికి నష్టం కలగడం అందరినీ తీవ్రంగా బాధిస్తోందని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అలంపూర్ జోగులాంబ దేవి అనగానే ప్రజల మనసులో ఒక మహిమాన్విత ప్రదేశం, ఆధ్యాత్మికతకు కేంద్రం అనే భావన కలుగుతుందని, ఇటీవలి పరిస్థితులు ఆ ప్రతిష్టను దెబ్బతీస్తున్నాయన్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారి ఈ వివాదాలకు ఫుల్ స్టాప్ పెట్టాల్సింది పోయి, ఒక వర్గంతో కలిసి ఆలయ ఆవరణలో మీడియా సమావేశాలు పెట్టడం, టెండర్లపై పక్షపాత లేఖలు తీసుకోవడం, ఉద్యోగులు కూడా వారి ఉద్యోగ నియమావళికి విరుద్ధంగా ఆలయం బయట నిరసనలు చేయడం, ఫోటోలను వారే సామజిక మధ్యమాల్లో పోస్ట్ చేయడం ఆలయాల పవిత్రతకి, రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నాయని గుర్తు చేశారు. అలంపూర్ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులుగా ఈ పరిణామాల పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నామని, ఆలయ గౌరవాన్ని కాపాడే దిశగా ఈ వివాదాలకు ముగింపు పలికేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖకు వారు విజ్ఞప్తి చేశారు. అలంపూర్ ఆలయాల శోభ తిరిగి చిగురించాలని, ఆధ్యాత్మిక వాతావరణం మరింత సంతరించుకునేలా చూడాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.ఖ

## మొంథా తుపాను ప్రభావం తీవ్రంగా ఉంది, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ అక్టోబర్ 29** .మొంథా తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు అన్నారు..ప్రజలు సాధ్యమైనంత వరకు ఇళ్ల నుంచి బయటకు రాకుండా ఉండాలని కోరారు.. అత్యవసర పరిస్థితుల్లో అధికారులకు సమాచారం ఆయన సూచించారు. మత్స్యకారులు చేపల వేటకు,పశువులను ఏరులలోకి చెరువులోకి తీసుకువెళ్ళొద్దన్నారు..ప్రజలు అవసరమయితే తప్ప ప్రయాణాలు చేయాలని,రాత్రి వేళల్లో వర్ష ప్రభావంతో వచ్చే వరద ఉధృతిని అంచనా వేసుకొని అప్రమత్తంగా ఉండాలన్నారు..విద్యుత్ స్తంభాలకు,విద్యుత్ ఉపకరణాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు.

## తుపాను ప్రభావంతో రైతులు నష్టపోకుండా చూడాలి

కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ జిల్లా/ అక్షర రేఖ) అక్టోబర్:29:** జిల్లా ప్రతినిధి రాస మల్ల మల్లేష్ వాతావరన శాఖదజిల్లా కి ఆరెంజ్ అలర్ట్ చేసిన నేపథ్యంలో... క్షేత్ర స్థాయి లో అధికారులు అప్రమత్తం గా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు తుపాను ప్రభావంతో కురుస్తున్న వర్షాల వల్ల... రైతులకు నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ వ్యవసాయ, మార్కెటింగ్, రెవిన్యూ, డి ఆర్డీ ఓ సంబందిత శాఖల అధికారులను బుధవారం ఉదయం టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించిన వరి ధాన్యం నిల్వలతో పాటు ఆయా ప్రాంతాల్లో ఆరబెట్టిన పంట ధాన్యం వర్షానికి తడిసి నష్టపోకుండా రైతులకు టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని అన్నారు. తుపాను ప్రభావం గురించి రైతులకు తెలియజేస్తూ, అప్రమత్తం చేయాలని కలెక్టర్ సూచించారు. రానున్న మూడు రోజుల పాటు అవసరమైతే వరి కోతలు జరపకుండా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం పంపిన వెంటనే దిగుమతి చేసుకునేలా పర్యవేక్షణ జరపాలని, వెంటవెంటనే ట్రక్ షీట్లు తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేయించాలని ఆదేశించారు.

## పొగాకు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

సిపిఎం మండల కార్యదర్శి జికె.ఈదన్న



**జోగులాంబ గద్వాల, అక్టోబర్ 29 (అక్షర రేఖ) :** మెంతా తుఫాన్ తాకిడికి జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ మండల వ్యాప్తంగా దాదాపు 15 వేల ఎకరాల పొగాకు పంట పూర్తిస్థాయిలో దెబ్బతిని చేతికి అందకుండా పోయిందని సిపిఎం మండల కార్యదర్శి జికే.ఈదన్న తెలిపారు.మండల పరిధిలోని లింగనవాయి గ్రామంలో రైతులతో కలిసి బుధవారం పొగాకు పంటను పరిశీలించారు.మెంతా తుఫాను మిగిల్చిన బీభత్సం పూర్తిస్థాయిలో రైతులను నట్టేట ముంచిందని గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షం వల్ల పంటలు నీట మునిగి రైతుకు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయని ఆయన వాపోయా. ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారాన్ని అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కౌలు రైతుల పరిస్థితి మరింత దారుణంగా మారిందని పత్తి, మొక్కజొన్న, ఉల్లి తదితర పంటలు వర్షంలో తడిసి రైతుకు తీవ్ర దుఃఖాన్ని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు.

# రైతులకు మొక్కజొన్న విత్తనాల పంపిణీ

**కేంద్ర మొక్కజొన్న పరిశోధన స్థానం వింటర్ నర్సరీ విభాగం మరియు తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం సంయుక్తంగా నిర్వహిస్తున్న ప్రథమ క్షేత్ర ప్రదర్శన (ఫ్రంట్లైన్ డిమాంస్ట్రేషన్) కార్యక్రమంలో భాగంగా**




**రఘునాథపల్లి/ అక్షర రేఖ) అక్టోబర్:29** రఘునాథపల్లి మండలం రామన్నగూడెం గ్రామంలో 50 మంది రైతులను ఎంపిక చేసి, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం విడుదల చేసిన డి ఎమ్ హెచు -206 మొక్కజొన్న విత్తనాలను రైతులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వింటర్ నర్సరీ విభాగం అధికారి సునీల్ గారు, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం భువనగిరి కోఆర్డినేటర్ డాక్టర్ డి. శ్రీలత, వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధన మరియు విస్తరణ సలహా మండలి సభ్యులు శ్రీ యాదగిరి, ఏవో శ్రీనివాస్, ఏఈఓ కల్పనా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునీల్, మాట్లాడుతూ, ఆల్ ఇండియా స్థాయిలో విడుదలైన డిహెచు ఎమ్ -206 రకం లక్షణాలు, రైతుల పొలాల్లోకి తీసుకురావడం ద్వారా లభించే లాభాలను వివరించారు. అనంతరం శ్రీలత, మొక్కజొన్న పంటలో యాజమాన్య పద్ధతులు మరియు శాస్త్రీయ సాగు విధానాలు గురించి రైతులకు అవగాహన కల్పించారు. రైతులను ఉద్దేశించి యాదగిరి, మాట్లాడుతూ, రైతు సేవా ఉత్పత్తి కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంతేకాక వ్యవసాయ శాఖ ఏవో శ్రీనివాస్, మొక్కజొన్న ఎండు తెగులు నివారణకు ట్రైకోడెర్మా విరిడి వ్యవసాయ శాఖ దగ్గర అందుబాటులో ఉంటుందని, సమయానికి దాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## ఉద్యోగం కాదు ఉపాధి సృష్టించుకోండి!

**ఎన్టిపిసి సిఎస్ఆర్-సిడి అండ్ దీప్తి మహిళా సమితి చేత గ్రామీణ మహిళలకు స్వావలంబన దిశగా ఉచిత శిక్షణ**






**అక్షర రేఖ గోదావరిఖని/పెద్దపల్లి, అక్టోబర్ 29 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్):** ఎన్టిపిసి సిఎస్ఆర్-సిడి విభాగం ఆధ్వర్యంలో, దీప్తి మహిళా సమితి సమన్వయంతో ఎన్ టి పి సి పరిసర గ్రామాల మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించబడనుంది. ఈ శిక్షణ కార్యక్రమం ఓకేషనల్ ట్రైనింగ్ సెంటర్, సాయి సేవ సమితి వద్ద మూడు నెలలపాటు కొనసాగనుంది. కార్యక్రమం ద్వారా గ్రామీణ మహిళల్లో నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాలు పెంపు లక్ష్యంగా పెట్టుకున్నారు. శిక్షణలో పాల్గొనదలచిన ఆసక్తి గల మహిళలు ఆధార్ కార్డు జిరాక్స్ మరియు పాస్‌పోర్ట్ సైజు ఫోటోతో రిజిస్ట్రేషన్ చేయవచ్చు. శిక్షణ వివరాలు శిక్షణ 3 నెలలు ఇవ్వబడును. అర్హత: 18 నుండి 35 సంవత్సరాల వయస్సు గల మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చు. చివరి తేదీ: 07-11-2025, 50 మంది మహిళలకు మాత్రమే (లిమిటెడ్ సీట్స్) రిజిస్ట్రేషన్ మరియు వివరాల కోసం...జి. కార్తీక్ 8106044670 చిలుముల శంకర్ 9794180335 సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ మహిళలు కుట్టు నైపుణ్యం అభివృద్ధి చేసుకుని, భవిష్యత్తులో స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు.ది

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి...




**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, అక్టోబర్ 29(అక్షర రేఖా న్యూస్):** చిన్న శంకరంపేట్ మండలంలోని గజగట్లపల్లి గ్రామానికి చెందిన ము ద్రాతి సత్తయ్య తండ్రి గట్టయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ 23 తారీకు గురువారం రోజున సాయంత్రం ఆరు గంటల సమయంలో మరణించడం జరిగింది . ఇట్టి విషయాన్ని స్థానిక నాయకులు ఉప్పలపులింగం రాజు గారు ఇట్టి విషయాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠరెడ్డి తిరుపతిరెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది వెంబడి స్పందించి ఒక క్వింటల్ బియ్యం ను కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బండారి యాదగిరి, బిఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు బండార నాగభూషణం, మాజీ బిఆర్ఎస్ మాజీ గ్రామ అధ్యక్షుడు ము ద్రాతి శంకర్, మాజీ వార్డ్ మెంబర్ ఐరేని సురేష్ గౌడ్, బర్మల రాజు, ము ద్రాతి యాదగిరి, పొన్న వీరస్వామి, సుధ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలి

**ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



**జనగామ జిల్లా/అక్షర రేఖ)అక్టోబర్:29:**జిల్లా ప్రతి నీది రసమల్ల మల్లేష్ భారీ వర్షాల నేపథ్యంలో నియోజకవర్గ ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని , ముంపు ప్రాంతాల్లో దాన్యాన్ని దగ్గరలోని సురక్షిత ప్రాంతాలకు తీసుకువెళ్లాలని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, సూచించారు. రానున్న రెండు, మూడు రోజులు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రధానంగా వర్షం సమయంలో చెట్ల కింద, పాడైన భవనాలు కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదన్నారు. అలాగే వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు కరెంటు వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని కరెంటు స్థంభాలు, ట్రాన్సాపార్మర్స్, ముట్టుకోరాదని కోరారు. వాగులు, కాలువలు, నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్ద కు వెళ్ళవద్దని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయాల్లో మాత్రమే బయటకు వెళ్లాలని సూచించారు. రైతులు పంటలను తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముంపు ప్రాంతాలు, వరద ప్రాంతాల్లో ఉన్న దాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తీసుకు వెళ్లాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. ప్రభుత్వ విభాగాలు, రక్షణ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో జిల్లా కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 9052308621కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# బాయిలర్ పేలుడు కార్మికుల ప్రాణాలకు ముప్పు

**సమగ్ర విచారణ జరపాలని ఏఐటీయూసీ డిమాండ్**



**అక్షర రేఖ సుల్తానాబాద్/పెద్దపల్లి, అక్టోబర్ 29 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్):** సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలోని కనకదుర్గ రైస్ మిల్లులో బాయిలర్ పేలుడు కారణంగా తీవ్రంగా గాయపడిన కార్మికులు రాయలింగు, కుమార్‌లకు తక్షణం కార్పొరేట్ వైద్యం అందించాలి అని ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ డిమాండ్ చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, నిర్లక్ష్యం చేసిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కడారి సునీల్ మాట్లాడుతూ... చాలా రైస్ మిల్లులు వాలిడిటీ లైసెన్స్ లేకుండా, పురాతన బాయిలర్లు ఉపయోగిస్తున్నాయి. ఆరు నెలలకు ఒకసారి బాయిలర్ ఇన్స్పెక్టర్ ద్వారా చెకప్ చేయించకపోవడం వలన ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఎలక్ట్రికల్, టెక్నికల్ లోపాలు ఉన్న బాయిలర్లను వెంటనే మార్చివేయాలని, అవసరమైతే కొత్త యంత్రాలను అమర్చాలని సూచించారు. రైస్ మిల్ యాజమాన్యాలు పూర్తి ఇన్సూరెన్స్ ఉన్నప్పటికీ, "కార్మికుల ప్రాణాలకు గ్యారెంటీ ఎవరు ఇస్తారు?" అని ప్రశ్నిస్తూ, కార్మికుల భద్రతపై అధికారులు దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. బాయిలర్ పేలుడు సంఘటనలపై బాయిలర్ ఇన్స్పెక్టర్ చే పూర్తి విచారణ జరిపి, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కడారి సునీల్ విజ్ఞప్తి చేశారు.

# పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలి



**రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్ పర్సన్ సీతా దయాకర్ రెడ్డి**

**జోగులాంబ గద్వాల, అక్టోబర్ 29 (అక్షర రేఖ) :** పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని,నాణ్యమైన విద్యను అందించడానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి సూచించారు. బుధవారం అలంపూర్‌లోని అంగన్వాడీ కేంద్రం-2, కేజీబీవీ(కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం) ను,అనంతరం గద్వాలలోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి విద్యార్థులతో స్నేహపూర్వకంగా ముచ్చటించారు. అక్కడ కల్పిస్తున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని కూడా పరిశీలించి, ఆహార నాణ్యతపై సిబ్బందికి సూచనలు ఇచ్చారు. పిల్లల విద్యా సామర్థ్యాలను వారిని చదివించటం ద్వారా తెలుసుకున్నారు. దేశ భవిష్యత్ పిల్లలపైనే ఆధారపడి ఉంటుందని,వారి అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పిల్లల అభ్యాసనం పట్ల ఆసక్తిని సృజనాత్మకంగా బోధించాలన్నారు. విద్యతో పాటు పిల్లలకు నైతిక విలువలు, సామాజిక అవగాహన, ఆత్మవిశ్వాసం పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు అపర్ణ, ప్రేమలత అగర్వాల్, వందన, చందన, వచన్ కుమార్, అడిషనల్ కలెక్టర్ నర్సింగ్ రావు,జిల్లా సంక్షేమ అధికారి సునంద, ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ పవన్, డీసీపీఓ నరసింహా, సీడీపీఓ సుజాత, సీవీసీ చైర్మన్ సహదేవుడు, మెంబర్ శైలజ, తహసీల్దార్ మంజుల, ఎంఈఓ అశోక్, సూపర్వైజర్ నర్గీస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## నిత్య వ్యాయామం తో మెరుగైన ఆరోగ్యం



**జగిత్యాల టౌన్, అక్టోబర్ 29, అక్షర రేఖ న్యూస్** జగిత్యాల పట్టణం 25వ వార్డు తులసీనగర్ లో హనుమాన్ వ్యాయామశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని జెండా ఆవిష్కరణ చేసి వ్యాయామశాల యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో హనుమాన్ వ్యాయామశాల వ్యవస్థాపక అధ్యక్షులు నీలగిరి వికాస్ రావు,ఆరుముల్ల పవన్, మాజీ కౌన్సిలర్ జంబర్తి రాజ్ కుమార్, చంద పృథ్వి, నాచుపల్లి రెడ్డి, తోపార రమేష్,రమణ ఒంటిపులి రాము వికాస్ దాము వెంకట రమణ వినయ్ రాజేష్ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం - క్షేత్ర దినోత్సవం





**జగిత్యాల జిల్లా . రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 29 అక్షర రేఖ న్యూస్** జగిత్యాల జిల్లా పొలాస దత్తత గ్రామమైన రాయికల్ మండలం అల్లీపూర్, సింగరావుపేట లోని నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం అను కార్యక్రమంలోని బాగంగా జె. జి. యల్. 24423 రకాన్ని సాగుచేసిన నల్లూరి లక్ష్మి జగదీశ్వర్ వరి పొలాన్ని సందర్శించి క్షేత్ర దినోత్సవం ని చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగదీశ్వర్ జె. జి. యల్. 24423 రకం బాగుంది అని దిగుబడి బాగా వస్తుంది అని తెలిపారు. అదే విధంగా తన తోటి రైతు సోదరులకు ఈ రకాన్ని కోసిన తరువాత ఇస్తాను అని, తన పొలములోనే యాసంగికి సాగుచేస్తాను అని తెలిపారు. అదే విధంగా డా. పి. స్పందన, వై. స్వాతి శాస్త్రవేత్తలు, ఏ. యి. ఓ. సతీష్, చిన్న రెడ్డి సాగు చేస్తున్న పసుపు పంట ను చూసి దుంప తొలిచు ఈగ ఉందని తెలిపి కార్బోఫురాన్ 3 సి. జి. గుళికలను ఎకరానికి 10 కిలోల చొప్పున వేయాలి అని సూచించారు. అదే విధంగా మర్రి ఆకు తెగులను గమనించడం జరిగింది. దీని నివారణకు ప్రోపికొనజోలు అనే మందును ఎకరానికి 200 మీ.లీ ల చొప్పున పిచికారీ చేయాలనీ తెలిపారు.

## మరణించిన మహిళ సంఘ సభ్యురాలి ఇన్సూరెన్స్ అమౌంట్ నామినికి అందజేత



**జగిత్యాల జిల్లా రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 29 అక్షర రేఖ న్యూస్** జగిత్యాల జిల్లా రాయికల్ పురపాలక సంఘం పరిధిలోని రాయికల్ పట్టణ మహిళ సమాఖ్య కి చెందిన శ్రీ విఘ్నేశ్వర స్లామ్ సమాఖ్య లోని శ్రీ విద్య స్వశక్తి సంఘానికి చెందిన కొత్తపెల్లి గంగు అనే సభ్యురాలు మరణించగా, ఆమె స్త్రీనిధి ద్వారా లక్ష రూపాయలు లోన్ తీసుకొని కొంత రికవరీ అమౌంట్ చెల్లింపు చేయగా, అట్టి సభ్యురాలికి సంబంధించి 84,643 రూపాయలు అప్పు నిల్వ క్లియర్ చేసుకొని ఇన్సూరెన్స్ అమౌంట్ 12,600 రూపాయలు తిరిగి సభ్యురాలీ నామిని అయిన కోడలుకి అందచేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.మనోహర్, మెప్మా టి.యం.సి. శరణ్య, ఆర్.పి. జ్యోత్స్న, సంఘ సభ్యులందరూ కలిసి, సంఘ సభ్యురాలైన నామినీకి అందజేయడం జరిగింది.

## కొనుగోలు కేంద్రాల్లో వర్షాలకు తడిసి ముద్దయిన వరి ధాన్యం



**రాయికల్ మండలం అక్టోబర్ 29 అక్షర రేఖ న్యూస్** బుధవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి వరి ధాన్యం తడిసి ముద్దయింది. జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట, అల్లీపూర్, సింగారావు పేట, రాయికల్, పరిసర ప్రాంతాల అనేక గ్రామాలలోని కొనుగోలు కేంద్రాల్లో రైతులు అమ్ముకోవడానికి అరబోసిన వరి ధాన్యం తడిసిపోయింది. దీంతో రైతులు కన్నీరు మున్నీరైయ్యారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు చేతికొచ్చే సమయానికి మాయదారి వర్షం నిండాముంచ్చిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షంతో కొనుగోలు కేంద్రాల్లో తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధర చెల్లించాలని వేడుకుంటున్నారు. అయితే మండలంలో నాలుగైదు రోజులుగా మేఘావృతమై చిదురు మొదురు చినుకులు కురుస్తుండడంతో రైతులు ఆగమవుతున్నారు. కష్టించి పెట్టుబడులు పెట్టి పంట సాగు చేస్తే వర్షానికి తడిసి నష్టం వాటిల్లిందని రైతులు వాపోతున్నారు. వాతావరణం మేఘావృతమై చల్లటి గాలులు వీస్తుండడంతో..రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. ధాన్యం రాశుల మీద టార్పాలిన కప్పిన..గాలి వస్తే ఎక్కడ లేచిపోతాయో, ధాన్యం ఎక్కడ తడిచిపోతుందోనన్న భయంతో కాలం వెళ్లదీస్తున్నారు. ప్రభుత్వం తడిసిన వరి ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసి తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# కాంగ్రెస్ ఆశలు చూపే పార్టీ. బీఆర్ఎస్‌నే ప్రజల ఆశ

పుట్ట మధూకర్
రాష్ట్రంలో అప్పులు చేసి ఢిల్లీకే మూటలు మోస్తున్నారు!
మంత్రి హోదాలో ఉన్నా ప్రజలకు
చేయూత ఇవ్వని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పై విమర్శలు
24 నెలల్లో ప్రజల అవసరాలు తీర్చలేదని
కాంగ్రెస్‌పై ప్రజల్లో విరక్తి
మన ఊరు మన పార్టీ మన బీఆర్ఎస్
పుట్ట మధూకర్ పిలుపు

**అక్షర రేఖ మంథని/పెద్దపల్లి, అక్టోబర్ 29 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్):** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పాలకులు ప్రజలకు హామీలు, ఆశలు మాత్రమే చూపుతున్నారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తీవ్రంగా విమర్శించారు. మంథని పట్టణంలోని రాజగృహాలో బుధవారం జరిగిన సమావేశంలో మల్హర్ మండలం అన్‌సాన్‌పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాసర్ల రాజయ్య, మాజీ సైనికుడు భనోత్ రాజు కుమార్ (డిల్లీ రాజు) తో పాటు వందమంది కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పుట్ట మధూకర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పుట్ట మధూకర్ మాట్లాడుతూ ...కాంగ్రెస్ ప్రభుత్వం 24 నెలల్లో ప్రజల అవసరాలు తీర్చలేకపోయింది. అప్పులు చేసి ఢిల్లీకి డబ్బులు మోస్తున్నారు. ప్రజలకు మాత్రం హామీలు, ఫోటోలు మాత్రమే అందుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు లు కనబడడమే లేదు. కనీస సౌకర్యాలు, పింఛన్లు, రైతు బీమా, బోనస్ %-% అన్నీ మాటలకే పరిమితం అయ్యాయి అని విమర్శించారు. మంత్రి హోదాలో ఉన్న శ్రీధర్‌బాబు సొంత ఊరిలో నలుగురికి కూడా చేయూత ఇవ్వలేకపోయారు. 40 ఏళ్లుగా ఒకే కుటుంబానికి అధికారం ఇచ్చినా ప్రజల బాగోగుల గురించి ఆలోచించలేదు అని మధూకర్ ఎద్దేవా చేశారు. తదుపరి మాట్లాడుతూ...గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తలే తిరగలేని పరిస్థితి ఏర్పడింది. ప్రజలు ఇప్పుడు చైతన్యవంతులయ్యారు. మన ఊరు, మన రాష్ట్ర పార్టీ అంటే బీఆర్ఎస్‌నే. గతంలో అధికార పార్టీ వదిలి బీఆర్ఎస్‌లో చేరినవాళ్లు చరిత్రలో నిలిచిపోయారు. కష్టకాలంలో పార్టీతో నిలబడిన వారినే ప్రజలు గుర్తుంచుకుంటారు అని తెలిపారు. ధన్వాడ గ్రామంలో ఇప్పటి వరకు ఒక్క ఇందిరమ్మ ఇల్లు పూర్తి కాలేదని, గత ప్రభుత్వం నడిపిన గురుకుల పాఠశాలలు ఈ ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆకలి తీరే వరకు నా పోరాటం ఆగదు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు చైతన్యం వచ్చే వరకు పోరాడుతూనే ఉంటాను అని పుట్ట మధూకర్ స్పష్టం చేశారు.





## తుపాను ప్రభావంతో రైతులు నష్టపోకుండా చూడాలి

:జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, అక్టోబర్ 29(అక్షర రేఖా న్యూస్):** మొంథా తుఫాను నేపథ్యంలో క్షేత్ర స్థాయి లో అధికారులు అప్రమత్తం గా ఉండాలని జిల్లా కలెక్టర్ అన్నారు. బుధవారం చేగుంట మండలంలోని కర్నాల్ పల్లి గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ...తుపాను ప్రభావంతో కురుస్తున్న వర్షాల వల్ల రైతులకు నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించిన వరి ధాన్యం నిల్వలతో పాటు ఆయా ప్రాంతాల్లో ఆరబెట్టిన పంట ధాన్యం వర్షానికి తడిసి నష్టపోకుండా రైతులకు టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని అన్నారు. తుపాను ప్రభావం గురించి రైతులకు తెలియజేస్తూ, అప్రమత్తం చేయాలని కలెక్టర్ సూచించారు. రానున్న మూడు రోజుల పాటు అవసరమైతే వరి కోతలు జరపకుండా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం పంపిన వెంటనే దిగుమతి చేసుకునేలా పర్యవేక్షణ జరపాలని, వెంటవెంటనే ట్రక్ షీట్లు తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేయించాలని ఆదేశించారు.

## నాయకులకు మనవి మొంథా తుఫాను భారీ వర్షాల పట్ల జిల్లా ప్రజలందరిని అప్రమత్తం చేయాలి

మెదక్ నియోజకవర్గం, మండల,పట్టణ అధ్యక్షులకు,
:మెదక్ నియోజకవర్గం ఎమ్మెల్యే
డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, అక్టోబర్ 29(అక్షర రేఖా న్యూస్):** భారీ వర్షాల నేపథ్యంలో మొంథా తుఫాను తీరం దాటిన నేపథ్యంలో గత రాత్రి నుంచి ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఈరోజు భారీ వర్షాల నేపథ్యంలో పలు సూచనలు ఇచ్చారు..లోతట్టు గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని, రైతులు, పశువుల కాపర్లు వాగులు వంకలు దాటకుండా కట్టడి చేయాలని, అందుకోసం అధికారిక సిబ్బంది సేవలను వినియోగించుకోవాలని, ఇప్పటికే జిల్లాలో పలు ప్రధాన రిజర్వాయర్లు నిండుకుండలా ఉన్నాయని, ఈ వర్ష ప్రభావంతో వరద ఉధృతి పెరిగే అవకాశం ఉన్న దృష్ట్యా నీటిపారుదల శాఖ అధికారులు,సిబ్బంది చెరువుల వద్ద పర్యవేక్షణ ఉండాలని, వాతావరణ శాఖ సూచనలను ఎప్పటికప్పుడు పాటిస్తూ ఉండాలి...అత్యవసర వైద్య సేవల విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. అత్యవసర పరిస్థితిలో తప్ప ప్రజలు ఇంటి నుంచి బయటికి రావద్దు అని కోరారు, అదేవిధంగా ప్రతి గ్రామంలోని గ్రామ శాఖల ద్వారా అధికారులతో కలిసి ప్రజలను అప్రమత్తం చేయాలని కోరారు.

## ఉపాధ్యాయులకు సాంకేతికతపై అవగాహన అవసరం



విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలి
జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

**జోగులాంబ గద్వాల, అక్టోబర్ 29 (అక్షర రేఖ) :** మారుతున్న కాలానుగుణంగా ఉపాధ్యాయులు సాంకేతికతపై అవగాహన పెంచుకొని, విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందేలా పాఠాలు బోధించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. బుధవారం గద్వాల బాలభవన్ లో విద్యాశాఖకు సంబంధించిన పలు యాప్ లు, వివిధ పోర్టల్ ల గురించి జిల్లాలోని అన్ని మండలాల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, నాన్ టీచింగ్ ఉద్యోగులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ఏఐ, ఇతర టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో ప్రతి ఒక్కరూ ముందుండాలనే లక్ష్యంతో ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ పనితీరు మెరుగుపడేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, ఉపాధ్యాయులు అందుకు అనుగుణంగా తమ విధులు నిర్వహించాలన్నారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు ప్రయోగపూర్వకంగా,వారికి అర్థమయ్యే రీతిలో బోధించాలన్నారు.పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మన జిల్లా మెరుగైన స్థానాన్ని పొందేందుకు ఇప్పటికే కార్యాచరణ ప్రణాళిక రూపొందించినందున, దాని ప్రకారం ముందుకెళ్లాలని ఆదేశించారు. తాను తరచు జిల్లాలోని పలు ప్రభుత్వ విద్యా సంస్థలను సందర్శిస్తూ విద్యార్థుల నైపుణ్యాలు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. చాలామంది విద్యార్థులు సరిగ్గా చదవలేక పోతున్నారని,వారికి అర్థమయ్యే రీతిలో బోధించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కెరీర్ కు ఉపయోగపడేలా పాఠ్యాంశాలు బోధించాలని, ఫలితంగా వారిలో నైపుణ్యాలు మెరుగుపడతాయన్నారు. మన రాష్ట్రం విద్యారంగంలో చెప్పుకోదగ్గ ప్రగతి సాధించేందుకు అభివృద్ధి చెందిన దేశాల్లో విద్యా వ్యవస్థ ఏ విధంగా ఉందో పరిశీలించేందుకు ప్రతి జిల్లా నుంచి ముగ్గురు ఉపాధ్యాయులను ఎంపిక చేసి త్వరలోనే విదేశాలకు పంపుతున్నట్లు తెలిపారు. విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించడమే కాక వివిధ విద్యా శాఖ కార్యక్రమాలతో ఉపాధ్యాయులకు బాధ్యతలు ఎక్కువగా ఉన్నప్పటికీ అంకిత భావంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యాపరంగా జోగులాంబ గద్వాల జిల్లా మెరుగైన స్థానంలో ఉండాలంటే ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ హెడ్మాస్టర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన ప్రధానోపాధ్యాయుల హ్యాండ్ బుక్ ను కలెక్టర్ విద్యాశాఖ అధికారులతో కలిసి విడుదల చేశారు. కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి , సెక్టోరియల్ అధికారులు శాంతిరాజు, హంపయ్య, ఎంఈఓ లు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళపై దాడి చేసి ఆభరణాలు దోచుకున్న నిందితుడికి ఐదు సంవత్సరాల జైలు శిక్ష, జరిమానా

:అదనపు ఎస్పీ ఎస్. మహేందర్



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, అక్టోబర్ 29(అక్షర రేఖా న్యూస్)బీ మెదక్ జిల్లా పరిధిలో** మహిళపై దాడి చేసి, ఆమె వద్ద ఉన్న బంగారం మరియు వెండి ఆభరణాలు లాక్కొని, ఆమెపై మానభంగం చేయడానికి ప్రయత్నించిన కేసులో నిందితుడు పకీరా నాయక్‌కు కోర్టు ఐదు సంవత్సరాల జైలు శిక్ష మరియు జరిమానా విధించిందని జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ తెలిపారు. ఈ నిందుతుడికి గతంలోనే ఒక కేసులో కోర్ట్ జీవిత ఖైదు విధించినది నిందితుడు పకీరా నాయక్ అనే వ్యక్తి ఒక మహిళపై దాడి చేసి, ఆమె వద్ద ఉన్న బంగారం మరియు వెండి ఆభరణాలను లాక్కొని, ఆమెపై మానభంగం చేయడానికి ప్రయత్నించాడు. ఈ ఘటనపై ఎండి గౌస్ గారు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. తరువాత ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి గారు సమగ్ర విచారణ జరిపి సాక్ష్యాధారాలను సేకరించారు. ప్రస్తుత ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ శంకర్ గారు సాక్షులను ప్రవేశపెట్టి పూర్తి సాక్ష్యాలను కోర్టు ముందు సమర్పించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ టి. వెంకటేష్ గారు తన వాదనలు సమర్థంగా వినిపించగా, పూర్తి సాక్ష్యాధారాలను పరిశీలించిన జిల్లా జడ్జ్ శ్రీమతి నీలిమ గారు నిందితుడు పకీరా నాయక్‌కు 5 సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ.10000 జరిమానా విధించినారని జిల్లా అదనపు ఎస్పీ గారు తెలిపారు. లైసోనింగ్ ఆఫీసర్ ఎసై విఠల్ గారు మరియు లు కృష్ణ మరియు సత్యనారాయణ నిందుతుడికి శిక్ష పడడంలో సహకరించారు.

## హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన తోకల శ్రీనివాస్ రెడ్డి

**(అక్షర రేఖ) హైదరాబాద్ అక్టోబర్ 29 :** రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి గారు ఈ మధ్యలో బాధ్యతలు స్వీకరించిన హైదరాబాద్ పోలీస్ కమిషనర్, సీనియర్ ఐపీఎస్ అధికారి శ్రీ వీ.సి. సజ్జనార్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలుపుతూ, దీపావళి శుభాకాంక్షలు అందించారు. శ్రీ వీ.సి. సజ్జనార్ గారు రాష్ట్రంలో వివిధ ముఖ్యమైన విభాగాల్లో సేవలందించిన ప్రముఖ అధికారిగా ప్రసిద్ధి చెందారు. ఇటీవల వరకు టిఎస్‌ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేసి, ఆ సంస్థను అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన ఆధ్వర్యంలో ఆర్టీసీ సేవలు ఆధునిక సాంకేతికతతో మరింత మెరుగై ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్నాయి. పోలీస్ విభాగంలో కూడా సజ్జనార్ గారు పలు బాధ్యతల్లో ఉన్నప్పుడు ప్రజా భద్రత, నేర నియంత్రణ, ట్రాఫిక్ సంస్కరణలు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వంటి



రంగాల్లో విశేష ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ, “సజ్జనార్ గారి నాయకత్వం వల్ల హైదరాబాద్ నగర భద్రతా వ్యవస్థ మరింత శక్తివంతమవుతుంది. ప్రజల సేవలో ఆయనకు అంకితభావం ప్రత్యేకం” అని తెలిపారు.

## సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి!

కదం తొక్కిన ఆర్.ఎఫ్.సి.ఎల్ కాంట్రాక్టు కార్మికులు
బోనస్‌లు, అలవెన్సులు ఇవ్వాలని అంబటి నరేష్ డిమాండ్




**అక్షర రేఖ గోదావరిఖని/పెద్దపల్లి, అక్టోబర్ 29 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్):** రామగుండం ఎరువుల కర్మాగారంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు తమ న్యాయమైన హక్కుల సాధన కోసం బుధవారం ప్లాంట్ గేట్ ఎదుట ప్లకార్డులతో నిరసన ప్రదర్శన చేపట్టారు.ఈ సందర్భంగా కార్మిక నాయకుడు అంబటి నరేష్ మాట్లాడుతూ... కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదే విధంగా కార్మికులకు అలవెన్సులు, బోనస్‌లు తక్షణమే మంజూరు చేయాలని కోరారు. అలాగే ప్లాంట్‌లో పని చేసే సమయంలో కార్మికులు ఉపయోగించే సెల్‌ఫోన్లు, బైకులు అనుమతించకపోవడం వల్ల సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. పని స్థలాల వద్దకు సెల్‌ఫోన్లు, బైకులు అనుమతించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను నిర్వాహకులు గమనించి తక్షణమే పరిష్కరించాలని కార్మిక నాయకులు హితవు పలికారు. సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తికి 3 రోజుల జైలు శిక్ష

రెండోసారి పట్టుబడటంతో 3 రోజుల జైలు ముగ్గురికి రూ.6 వేల జరిమానా విధించిన కోర్టు



**అక్షర రేఖ గోదావరిఖని /పెద్దపల్లి, అక్టోబర్ 29 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్):** రామగుండం ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలలో ఒక వ్యక్తి 3 రోజుల జైలు శిక్షను ఎదుర్కొన్నాడు. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీలలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన నలుగురు వ్యక్తులను గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ వెంకటేష్ దుర్వ ముందు హాజరుపరచగా, వారిలో ముగ్గురికి రూ.6,000 చొప్పున జరిమానా విధించగా, మరో వ్యక్తి రెండవసారి పట్టుబడినందుకు 3 రోజుల జైలు శిక్ష విధించారు. జైలు శిక్ష విధించబడిన వ్యక్తి మెకానిక్‌గా పనిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అనంతరం ఆయన్ని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించారు.

## రోడ్లపై పశువులను తిరగనివ్వొద్దు

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ హెచ్చరిక




**అక్షర రేఖ గోదావరిఖని/పెద్దపల్లి, అక్టోబర్ 29 (జిల్లా ప్రతినిధి నాగండ్ల రవి కుమార్):** యజమానులు తమ పశువులను రోడ్లపై సంచరించ నివ్వకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని రామగుండం నగరపాలక సంస్థ అధికారులు సూచించారు. గత సెప్టెంబర్ 23వ తేదీ నుంచి రోడ్లపై సంచరిస్తున్న గోవులను మున్సిపల్ సంస్థ ఆధ్వర్యంలో సంజయ్ గాంధీ నగర్‌లో ఏర్పాటు చేసిన గోశాలకు తరలించి సంరక్షణ చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటివరకు 77 పశువులను గోశాలకు తరలించగా, వాటిలో 31 పశువులను యజమానులు జరిమానా చెల్లించి విడిపించుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇకపై గోశాల నుండి పశువులను తీసుకెళ్లాలనుకునే యజమానులు రూ.10,000 జరిమానాతో పాటు రోజుకు రూ.250 చొప్పున నిర్వహణ రుసుము చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఇప్పటివరకు రోడ్లపై తిరుగుతున్న గోవులను మాత్రమే గోశాలకు తరలించగా, ఇకముందు గేదెలను కూడా రోడ్లపై సంచరిస్తే గోశాలకు తరలించి ఉంచుతామని అధికారులు హెచ్చరించారు. యజమానులు తమ పశువులు రోడ్లపై తిరగకుండా ముందుగానే తగు చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) మరియు రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ జే.అరుణశ్రీ విజ్ఞప్తి చేశారు.

## మెదక్ టౌన్ గాంధీనగర్‌లో మద్యం మత్తులో హత్య కేసు నిందితుడికి జీవిత ఖైదు, ?2,000 జరిమానా

:అదనపు ఎస్పీ ఎస్. మహేందర్



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, అక్టోబర్ 29(అక్షర రేఖా న్యూస్):** మెదక్ పట్టణంలోని గాంధీనగర్ ప్రాంతంలో మద్యం మత్తులో జరిగిన గొడవలో జరిగిన హత్య కేసులో నిందితుడు కోసిక విజయ్‌కు జీవిత ఖైదు మరియు రూ.2,000 జరిమానా విధించిందని జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ తెలిపారు. కోసిక విజయ్ (వయసు 20, సాయిలు), విలియమ్స్ మరియు మరో స్నేహితుడు కలిసి మద్యం సేవించి ఆటోలో గాంధీనగర్‌కు వచ్చారు. ఈ సమయంలో విలియమ్స్ తన కుమారుడు జైలుకు వెళ్లడానికి విజయ్ కారణమని ఆరోపిస్తూ వాగ్వాదానికి దిగాడు. వాగ్వాదం తీవ్రరూపం దాల్చి “నిన్ను చంపుతా” అని విలియమ్స్ విజయ్‌ను బెదిరించాడు.గతంలో విలియమ్స్ మరియు అతని కుమారుడు మున్నా కలిసి విజయ్ మరియు అతని బావా రాజుపై దాడి చేసిన ఘటనను గుర్తుచేసుకున్న విజయ్, ఆవేశంతో ఇంట్లో ఉన్న కర్రతో విలియమ్స్ తలపై కొట్టి హత్య చేశాడు. ఈ ఘటనపై అప్పటి దర్యాప్తు అధికారి సీఐ నాగరాజు గారు కేసు నమోదు చేసి, సమగ్ర విచారణ జరిపి సాక్ష్యాధారాలను సేకరించారు. ప్రస్తుత ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఇన్‌స్పెక్టర్ డి. మహేష్ గారు సాక్షులను ప్రవేశపెట్టి, పూర్తి సాక్ష్యాధారాలను సమర్పించారు.విచారణ అనంతరం జిల్లా ప్రిన్సిపల్ జడ్జి శ్రీమతి జి. నీలిమ గారు నిందితుడు కోసిక విజయ్‌కు జీవిత ఖైదు మరియు రూ.2,000 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ టి. వెంకటేష్ న్యాయపరమైన వాదనలు సమర్థంగా వినిపించారు. అలాగే లైసనింగ్ ఆఫీసర్ ఎస్ఐ బి. విఠల్ గారు మరియు సీడీఓ లు కానిస్టేబుల్ రవీందర్ గౌడ్ గారు, రామయ్య గారు, దర్యాప్తు మరియు కోర్టు ప్రక్రియలో సహకారం అందించారు.

# పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా పాపన్నపేట పోలీస్ స్టేషన్ బాంబ్ బ్లాస్ట్‌లో అమరుడైన అబేద్ హుసేన్ కుటుంబాన్ని పరామర్శించిన అదనపు ఎస్పీ

ఎస్. మహేందర్ ...

**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, అక్టోబర్ 29(అక్షర రేఖా న్యూస్):** పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా, 1999 సంవత్సరంలో అసాంఘిక శక్తులు పాపన్నపేట పోలీస్ స్టేషన్‌పై జరిపిన బాంబ్ బ్లాస్ట్‌లో విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన ఐదుగురు పోలీసు సిబ్బందిని స్మరించుకుంటూ, ఈ రోజు జిల్లా అదనపు ఎస్పీ శ్రీ ఎస్. మహేందర్ గారు మెదక్ టౌన్‌లోని జంబీకుంట ప్రాంతంలో నివాసం ఉంటున్న కానిస్టేబుల్ ఎం.డి. అబేద్ హుసేన్ (330) గారి 2 వ కుమారుడు ఖైధర్ హుసేన్ గారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మహేందర్ గారు అబేద్ హుసేన్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఆ ఘటనలో వీరమరణం పొందిన పోలీసు సిబ్బంది ు హెడ్ కానిస్టేబుల్ ఎస్. రఘునందన్ ( 446), కానిస్టేబుల్ ఎం.డి. అబేద్ హుసేన్ ( 330), డి. రామచందర్ ( 1185), ఎన్. ప్రసాద్ ( 117), టి. నర్సింహులు ( 1193).ప్రజల రక్షణ కోసం ప్రాణాలను అర్పించిన వీరుల త్యాగం మరువలేనిదని, వారి సేవలు శాశ్వతంగా పోలీసు శాఖ చరిత్రలో నిలిచిపోతాయని అదనపు ఎస్పీ మహేందర్ గారు పేర్కొన్నారు. అమరుల కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆయన, వారి సంక్షేమం కోసం పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. విధి పట్ల నిబద్ధత, ధైర్యం, త్యాగం వంటి విలువలు ప్రతి పోలీసు సిబ్బందిలో నిలిచి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ శ్రీ డి. ప్రసన్న కుమార్ గారు, మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీ మహేష్ గారు, మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## అత్యవసర సమయాల్లో కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1077 ను సంప్రదించాలి...

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

లికంట్రోల్ రూమ్ నెంబర్ పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ అక్టోబర్ -29** తుఫాన్ నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఏదైనా అత్యవసర పరిస్థితులు, సమస్యలకు వెంటనే కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1077 కు కాల్ చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ కారణంగా మన ఖమ్మం జిల్లాలో అక్టోబర్ 29, 30 తేదీలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. తుఫాన్ నేపథ్యంలో కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, వరద సహాయక చర్యలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఏదైనా ప్రమాదాల్లో చిక్కుకుంటే వెంటనే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1077 కు ఫోన్ చేయాలని అన్నారు. వరదలు, భారీ వర్షాలకు సంబంధించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్న వెంటనే కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1077, సెల్ ఫోన్ నెంబర్ 9063211298 నెంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు అందించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నార

## భారీ వర్షాల నేపథ్యంలో డిపివో ఖమ్మం ఆర్ ఎస్ పి లత పరిశీలన..





**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ తల్లాడ/అక్టోబర్/ 29** తల్లాడ మండల పరిధిలోని బిల్లుపాడు, కొత్త వెంకటగిరి, మరియు రామ చంద్రపురం గ్రామాల మధ్య ప్రమాదకరం గా ప్రవహిస్తున్న బిల్లుపాడు వాగును పరిశీలించారు... ఈ సంద్భంగా మండల ప్రజానికానిక తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అప్రమత్తంగా ఉండాలని అత్యవసరం అయితేనే తప్ప బయటకు రావొద్దని, తడి గా ఉన్న కరెంట్ స్తంభాలను తాక వద్దని, శిధిలావస్థలో ఉన్న భవనాలు, ప్రహరీ గోడల వద్ద జాగ్రత్తగా ఉండాలని, చుట్టూ నీరు ఉన్న వారు గ్రామ పంచాయితీ కార్యాలయం ల యందు లేదా రైతు వేదిక లు మరియు ఇతర ప్రభుత్వ భవనాల్లో నివాసం ఉండాలని గ్రామ పంచాయితీ వారు కనీస సౌకర్యాలు అందిస్తారని తెలిపారు.. రైతులు కూడా పొలాల వద్ద మోటార్ వైర్ల తో జాగ్రత్తగా ఉండాలని సూచించారు... ప్రజలు ఎవరూ కూడా ప్రమాదకరం గా ప్రవహిస్తున్న వాగులు వంకలు, బ్రిడ్జీలు దాటే ప్రయత్నం చేయొద్దని తెలిపారు గ్రామ పంచాయితీ కార్యదర్శులు అందరూ అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చుస్కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ వెంట ఖమ్మం మరియు కల్లూరు డి ఎల్ పి ఓ, జివిఎస్ నారాయణ, యంపిడివో సురేష్ బాబు , మూడు గ్రామాల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మొంథా తూఫాన్ పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి.

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
అధికారులు ఎగువ నుండి వచ్చే వరదను
ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలి
ముంపుకు గురి అయ్యే ప్రాంతాలను గుర్తించి, ఆయా
ప్రాంతాల ప్రజలకు పునరావాస కేంద్రాల ఏర్పాటు చేయాలి
అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు కలెక్టరేట్
లో 1077, 9063211298 టోల్ ఫ్రీ నెంబర్
ఖమ్మం నగరం, పెద్దతండా మున్నేరు పరివాహక
ప్రాంతాలలో పర్యటించి ఎగువ నుంచి
ప్రవహించే వరద ప్రవాహాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ అక్టోబర్ -29** ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వరదతో మున్నేరు వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మొంథా తూఫాను ప్రభావంతో మున్నేరు నది పరివాహక ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తల కోసం బుధవారం ఖమ్మం నగరంలోని కాల్వఒడ్డు, మున్నేరు ఘూట్, గణేష్ నిమజ్జన ఘూట్, బొక్కలగడ్డ, ఖమ్మం రూరల్ మండలంలోని జలగంనగర్, కేబీఆర్ నగర్, గ్రీన్ కాకతీయనగర్ తదితర ప్రాంతాలలో జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ ఆగస్త్య తో కలిసి పర్యటించారు. మున్నేరు బ్రిడ్జి వద్ద వరద ప్రవాహాన్ని, నీటిమట్టం స్థాయిని కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మున్నేరు పరిసర ప్రాంతాలు బొక్కలగడ్డలో స్థానిక ప్రజలతో కలెక్టర్ ముచ్చటిస్తూ, భారీ వర్షాలతో ఎగువ జిల్లాల నుండి మున్నేరు వరద పెరుగుతున్నందున అందరూ జాగ్రత్తగా ఉండాలని, అధికారులకు సహకరించాలని, వరద ఎప్పటికప్పుడు గమనించుకోవాలని సూచించారు. మున్నేరు వరద ముంపు ప్రాంతాల్లో నీటి మట్టం పెరుగుతున్న దృష్ట్యా అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు, అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సంబంధిత విభాగాల అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మొంథా తూఫాను ప్రభావంతో ఎగువ ప్రాంతంలో వర్షాలు కురుస్తుండటంతో మున్నేరుకి వరద ముప్పు పెరుగుతుందని, ప్రస్తుతం ఖమ్మం వద్ద మున్నేరు 17 అడుగుల మేర ప్రవహిస్తోందని మరో రెండు అడుగులు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని తెలిపారు. అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉన్నామని, ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే స్పందించేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. ప్రజలు అనవసరంగా ముంపు ప్రాంతాల్లో తిరగవద్దని కోరారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో పూర్తి సంసిద్ధతతో స్థానికంగా ఉంటూ మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. నీటిపారుదల, రెవెన్యూ, పంచాయతీ, మున్సిపల్, పోలీస్ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వరద పెరిగే అవకాశం ఉన్నందున మున్నేరు నది, బ్రిడ్జి ల పైకి ప్రజలు అనవసరంగా రావద్దని, ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, మున్సిపల్, పోలీస్, ఇరిగేషన్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా డాక్టర్ లక్ష్మీ సాయి దీపిక పెండ్లి వేడుక..



నూతన వధూవరులను

ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్..

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ వైరా/అక్టోబర్/29** వైరా మిట్టపల్లి సిల్స్ అధినేత లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు మిట్టపల్లి శ్రీనివాసరావు మంజుల దంపతుల కుమార్తె చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి లక్ష్మీ సాయి దీపిక పెళ్లి వేడుక అంగరంగ వైభవంగా సన్నాయి మేళ తాళాలతో వైరాలోని కమ్మవారి కళ్యాణ మండపంలో బుధవారం జరిగింది. స్వస్థ శ్రీ చాంద్రమానేన శ్రీ విశ్వాస నామ సంవత్సర కార్తీక మాస శుద్ధ అష్టమి బుధవారం ఉదయం గం11.3 నిమిషాలకు ఉత్తరాషాడ నక్షత్ర యుక్త ధనుర్ లగ్న సుముహూర్తమున ఖమ్మం జిల్లా మధిర వాస్తవ్యులు శ్రీ వేములపల్లి విశ్వనాథం సుజాత దంపతుల కుమారుడు వెంకట సత్య కృష్ణ నాగాంజనేయ మణికంఠ బంధుమిత్రులు శ్రేయోభిలాషులు స్నేహితులు రాజకీయ ప్రముఖుల మధ్య ఘనంగా వివాహం జరిగింది. సరిగ్గా గం.11.3 నిమిషాలకు వేద పండితుల మంత్రోచ్చరణతో జిలకర బెల్లం పెట్టారు అనంతరం బంధువులు సకుటుంబ సపరివారంగా సతి సమేతంగా విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. నూతన వధూవరులను ఆశీర్వదించిన వారిలో వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సొసైటీ అధ్యక్షులు బి.రాజశేఖర్ మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్ వనమా విశ్వేశ్వరరావు మిట్టపల్లి సత్యంబాబు లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు లయన్స్ కంటి హాస్పటల్ చైర్మన్ డాక్టర్ కాపమురళీకృష్ణ ఉండ్రు శ్యాంబాబు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి మిట్టపల్లి నాగిజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పొదిలి హరినాథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొళ్ళ గంగారావు రాష్ట్ర పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి పట్టణ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు రాష్ట్ర పీసీసీ కార్యదర్శి నూతి సత్యనారాయణ గ్రంధి ప్రవీణ్ కుమార్ అనుమోలు భాస్కరరావు మిట్టపల్లి రాఘవరావు పెనుగొండ ఉపేందర్ రావు రాయపూడి వెంకటేష్ రజిని నూకల ప్రసాదరావు అన్నపూర్ణ దంపతులు గజ్జల కృష్ణమూర్తి మణి దంపతులు మాదినేని దుర్గాప్రసాద్ సునీత దంపతులు రంగా సత్యనారాయణ వాసవి దంపతులు రాయల జగదీష్ అన్నపూర్ణ దంపతులు మిట్టపల్లి జగన్ మహాలక్ష్మి దంపతులు డాక్టర్ తుమ్మ శ్రీనివాస్ రెడ్డి డాక్టర్ పెంట్యాల భాస్కరరావు వనమా మల్లికార్జునరావు కట్టా కృష్ణార్జునరావ్ చింతలపూడి వెంకటేశ్వరావు చెరుకూరి శ్రీనివాసరావు చెరుకూరి చలపతి షేక్ లాల అహ్మద్ బంధువులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు స్నేహితులు వేములపల్లి మిట్టపల్లి వారి కుటుంబ సభ్యులు తదితరులు నూతన దంపతులను ఆశీర్వదించారు.

## ముదిరాజ్ కమలమ్మ గారికి బీజేపీ నేతల శ్రద్ధాంజలి




(అక్షర రేఖ) రాజేంద్రనగర్ అక్టోబర్ 30 : రాజేంద్రనగర్ పరిధిలోని గాంధీనగర్ నివాసి కీ.శ్రీ. శ్రీమతి దోష్య కమలమ్మ ముదిరాజ్ గారి దశదినకర్మలు గురువారం ఘనంగా నిర్వహించబడ్డాయి. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సామాజిక నాయకులు, పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి. సత్యనారాయణ ముదిరాజ్, కుటుంబ సభ్యులు డి. అనిల్ కుమార్, డి. అనురాగ్, మన్మడ్లు, డి. అంజయ్య, డి. దేవేందర్ మరియు మునిమండ్లు డి. కౌశిక్ ముదిరాజ్ పాల్గొని, గీతాలు మరియు శ్లోకాలతో శ్రద్ధాంజలి అర్పించారు. వారు మాట్లాడుతూ ు "ముదిరాజ్ కమలమ్మ గారు జీవితాంతం కుటుంబానికి, సమాజానికి సేవ చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాం" అని తెలిపారు.

## భారీ వర్షాల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జాగ్రత్తలు పాటించండి - సురక్షితంగా ఉండండి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి గౌడ్



**తరిగోప్పుల(అక్షర రేఖ)అక్టోబర్:29** మొంథా తుఫాన్ కారణంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తరిగోప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి గౌడ్ సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటికి రాకూడదని తెలిపారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కరెంటు స్తంభాలను ముట్టుకో రాదన్నారు. విద్యుత్ అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి కరెంటు పనులు చేయకూడదన్నారు. పాత ఇండ్లలో నివాసం ఉండకూడదన్నారు. పలు గ్రామాల ప్రజలు కూడా భారీ వర్షాల కారణంగా జాగ్రత్తగా ఉండాలన్నారు. చిన్నారులు వృద్ధులు వాహనదారులు రైతులు బయటికి వెళ్ళరాదన్నారు. భారీ వర్షాలతో తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## డిసీఏం వ్యాన్ వరద నీటిలో కొట్టుకుపోయింది. ..

వాన్లో వున్న డ్రైవర్ గల్లంతు...



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ వైరా/అక్టోబర్/29** ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం లో గత రాత్రి నుంచి కురిసిన భారీ వర్షానికి జన్నారం వద్ద నిమ్మవాగు పొంగి ప్రవహిస్తుంది. వరద ఉధృతి చూసుకోకుండా డీసీఎం డ్రైవర్ వరద నీటిలో బ్రిడ్జిపై నుండి వెళ్తుండగా అదుపుతప్పి ప్రమాదవ శాత్తు డీసీఎం వ్యాన్ వరద నీటిలో కొట్టుకుపోయింది. వాన్లో వున్న డ్రైవర్ గల్లంతు అయ్యాడు స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి పోలీసులు మండల రెవెన్యూ అధికారులు చేరుకొని గాలింపు చర్యలు చేపట్టారు. కలెక్టర్ ప్రమాద సంఘటన తెలుసుకొని యుద్ధ ప్రాతిపదికన గాలింపు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పల్లిపాడు నుంచి ఏనుకూరు వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు.

## మొంథా భారీ తుఫాను కారణంగా కుదేలైన అన్నదాతలు ..

అకాల వర్షంతో అపార నష్టంలిచేతికొచ్చిన పంట కళ్ళ ముందేలినేలపాలు ..

ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని వేడుకలు ..











**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ అక్టోబర్ అక్టోబర్ 29** మొంథా భారీ తుఫాన్ కారణంగా బుధవారం తెల్లవారుజామున నుండి కురుస్తున్న ఎడతెరిపి లేకుండా వానలకు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా నియోజవర్గ , మండలంలో రైతులు కుదేలవుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయానికి తుఫాను కారణంగా నీటిపాలు కావడంతో కన్నీరు మున్నీరుగా తమ విలపిస్తున్నారు. ముఖ్యంగా పత్తి పంట చేతికి రావడంతో కురుస్తున్న వర్షాలకు మొలక ఎత్తే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు ఆరుగాలం కష్టపడి పంట చేతికొచ్చే సమయానికి వర్షం కారణంగా నేత మరణంతో రైతుల కోసం అంత ఇంత కాదని చెప్పాలి తుఫాన్ చాలా వేగంగా వహించి మండల రైతులను పెద్ద మొత్తంలో ఊబిలోకి నెట్టింది భారీ వర్షాల కారణంగా జనం జీవితాలను దెబ్బతీస్తూ పల్లె ప్రాంతాల్లో విస్తృతంగా పంట పొలాలను నాశనం చేసింది వరి పత్తి మిరప పంటలు తుఫాన్ తో పాటు గాలి వర్షం ముప్పుతో కిందపడిపోవడం వలన రైతులకు భారీగా హార్దిక నష్టం కలిగింది. రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.. భారీ తుఫాన్ కారణంగా పంట నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతులు ముక్త కంఠంతో కోరుతున్నారు. చేతికొచ్చిన పంట నేలపాలు కావడంతో వ్యవసాయ సాగుకు వేలాది రూపాయలు అప్పు తెచ్చి సాగు చేశామని వడ్డీ మందం కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన పంట వివరాలను నమోదు చేసి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఏకధాటి వాన

-మొదటిపేజీ తరువాయి

గ్రామాలను వరద ముంచెత్తింది. మంగళవారం రాత్రి ఏపీలో తీరం దాటిన తుపాను.. అనూహ్యంగా తెలంగాణవైపు దిశ మార్చుకోవడంతో రాష్ట్రంలో జనజీవనం స్తంభించిపోయింది. వాతావరణశాఖ అంచనాల ప్రకారం ఈ తుపాను కోస్తాంధ్ర నుంచి ఛత్తీస్‌గఢ్, ఒడిశాలవైపు వెళ్తుందని భావించారు. అందుకు భిన్నంగా బుధవారం ఉదయం తరువాత క్రమంగా దిశ మార్చుకుంది. ఉత్తరాంధ్ర, తెలంగాణ సరిహద్దుల మీదుగా దక్షిణ ఛత్తీస్‌గఢ్ వైపు కదులుతోంది. ఈ ప్రభావంతో కురిసిన వర్షాలకు హనుమకొండ, వరంగల్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, జనగామ, మహబూబాబాద్, నల్గొండ, సూర్యాపేట జిల్లాలు వణికిపోయాయి. బుధవారం సాయంత్రానికి కొంత బలహీనపడిన తుపాను వాయుగుండంగా మారింది. గురువారం సాయంత్రానికి వాయుగుండం పూర్తిగా బలహీనపడే అవకాశాలున్నట్లు అంచనా వేస్తున్నారు. వర్షాలకు పలు జిల్లాల్లో వరి వేలాది ఎకరాల్లో వరి పంట నేలకొరిగింది. కోసిన చోట్ల పంట వరదకు కొట్టుకుపోయింది. పత్తి, మక్కలు నీట తడవడంతో రైతులు తేమశాతంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైళ్లు స్టేషన్లలో ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. పలు రైళ్లను దారి మళ్లించారు. బస్టాండ్లలోకి నీరు చేరడంతో చాలా జిల్లాల్లో బస్సుల రాకపోకలకు అంతరాయం కలిగింది.

**తొమ్మిదిగంటలు.. ఓరుగల్లు ఆగమాగం**

ఆకాశానికి చిల్లుపడిందా అన్నట్లు కురిసిన అత్యంత భారీ వర్షాల ధాటికి ఉమ్మడి వరంగల్ జిల్లా వణికిపోయింది. రాష్ట్రంలోనే అత్యధికంగా హనుమకొండ జిల్లా భీమదేవరపల్లిలో 41.2 సెం.మీ వర్షపాతం నమోదైంది. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడలో 34.8 సెం.మీ కుంభవృష్టి కురిసింది. ఉదయం ఎనిమిది నుంచి రాత్రి 8 గంటల లోపు ఈ స్థాయి భారీ వర్షపాతం నమోదు కావడం రికార్డు. నెక్కొండ, సంగెం, ఖిలా వరంగల్, వర్ధన్నపేట, రాయపర్తి, వరంగల్, గీసుగొండ, చెన్నారావుపేట మండలాల్లో కుండపోత పోసింది. జనగామ జిల్లా పాలకుర్తి, నర్మెట్ట మండలాలతోపాటు హనుమకొండ జిల్లాలో వర్షాల ధాటికి జనజీవనం ఆగమాగం అయ్యింది. భీమదేవరపల్లి, హసన్‌పర్తి, దామెర మండలాల్లో పలు గ్రామాల మధ్య రాకపోకలు స్తంభించిపోయాయి. మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి, డోర్నకల్, గార్ల మండలాలను వాన ముంచెత్తింది. గ్రేటర్ వరంగల్ పరిధిలోని పలు కాలనీలు, అండర్‌పాస్‌లు ఉన్న ప్రదేశాలు నీట మునిగి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఎంజీఎం ఆసుపత్రి, హనుమకొండ బస్టాండు ఆవరణలు నీట మునిగాయి. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారంలోని ఓ కోళ్లఫారంలోకి వరద నీరు చేరడంతో సుమారు 5 వేల కోళ్లు మృతి చెందాయి. మొరిపిరాల శివారులోని లింగాలకుంటలో 15 గొర్రెలు గల్లంతయ్యాయి.

**నల్గొండపై వరద బండ**

ఉమ్మడి నల్గొండ జిల్లాను వర్షాలు, వరదలు అతలాకుతలం చేశాయి. యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు, అడ్డగూడూరు, ఆలేరు తదితర మండలాల్లో వాగులు ఉప్పొంగాయి. మూసీ ఉప్పొంగడంతో పలు మండలాల మధ్య రాకపోకలు నిలిచాయి. సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో పాఠశాలలను వరద చుట్టుముట్టింది. దేవరకొండ-కొమ్మేపల్లి ప్రాంతంలోని గిరిజన గురుకుల బాలుర పాఠశాల నీట మునగడంతో నల్గొండ ఎస్పీ శరత్‌చంద్ర పవార్, ఏఎస్పీ మౌనికలు తమ సిబ్బందితో స్వయంగా పాఠశాలకు వెళ్లి.. విద్యార్థులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. కొండమల్లేపల్లితోపాటు గౌరికుంట తండాలో ఇళ్లలోకి వరద ముంచుకొచ్చింది. మూసీ ప్రాజెక్టుకు వరద చేరుతుండటంతో అధికారులు ఏడు గేట్లను ఎత్తి నీటిని విడుదల చేశారు. సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలో కస్తూర్బా పాఠశాల జలదిగ్బంధమైంది. మద్దిరాలకు ద్విచక్ర వాహనంపై వస్తున్న కోట లక్ష్మీనారాయణ (49)పై చెట్టు కూలడంతో దుర్మరణం చెందారు. దేవరకొండ నియోజకవర్గం చందంపేట మండలం తెల్‌దేవరపల్లి గ్రామంలో బుధవారం 18.58 సెం.మీ. గరిష్ఠ వర్షపాతం నమోదైంది.

**నాగర్‌కర్నూల్ గుండె గుభేల్**

మంగళవారం రాత్రి నాగర్‌కర్నూల్ జిల్లా అతి భారీ వర్షానికి వణికిపోయింది. ఉప్పునుంతల మండలంలో 20.8 సెం.మీ వర్షం కురిసింది. అమ్రాబాద్‌లో 19.7, అచ్చంపేటలో 17.8, పదరలో 16.2, బల్మూరులో 14.9 సెం.మీ కురిసింది. ఈ జిల్లా వ్యాప్తంగా 15 మండలాల్లో భారీ వర్షాలు కురిశాయి. మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లోనూ పలు చోట్ల భారీ వర్షాలు కురిశాయి. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. కృష్ణా, తుంగభద్ర నదులకు భారీగా వరద వస్తోంది. తాడూరు మండలం అంతారం శివారులో రాత్రిపొలంలో ఉన్న గొర్రెల మంద వర్షం, చలికి తట్టుకోలేక 30 గొర్రెపిల్లలు మృతిచెందాయి. ఉప్పునుంతల మండలం లత్తీపూర్ వద్ద దిండి వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో శ్రీశైలం- హైదరాబాద్ జాతీయ రహదారిపై రాకపోకలు నిలిపివేశారు.

**భయపెడుతున్న మున్నేరు**

ఖమ్మం జిల్లాలో ఆకేరు వాగులోంచి భారీగా వరద నీరు చేరటంతో ఖమ్మం నగరంలో మున్నేరు ఉధృతంగా ప్రవహిస్తోంది. మున్నేరు నీటిమట్టం 19.20 అడుగులకు చేరుకోవడంతో అధికారులు అప్రమత్తమై పునరావాస కేంద్రాలను సిద్ధం చేశారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం అంజనాపురం, ఏన్కూరు మండలం జన్నారం మధ్యనున్న రహదారి వంతెనపై ఉధృతంగా ప్రవహించిన వాగును దాటుతుండగా.. ఓ డీసీఎం వాహనం కొట్టుకుపోయింది. డ్రైవర్ గల్లంతయ్యారు. అతడిని అశ్వారావుపేటకు చెందిన మురళి(30)గా గుర్తించారు.

**16 జిల్లాలకు వరద ముప్పు**

భారీ వర్షాలతో 16 జిల్లాలకు వరద ముప్పు పొంచి ఉందని వాతావరణశాఖ ప్రకటించింది. గోదావరి పరీవాహకంలో ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి, కరీంనగర్, సిద్దిపేట, హనుమకొండ, జనగామ, యాదాద్రి భువనగిరి, వరంగల్, మహబూబాబాద్, మెదక్, మేడ్చల్ మల్కాజిగిరి, పెద్దపల్లి జిల్లాల్లో వాగులు, వంకల్లో ప్రవాహ ఉధృతి పెరగనుంది. ప్రాజెక్టులు, చెరువులకు వరద పోటెత్తి వాటి దిగువ ప్రాంతాల్లో ముంపు ప్రమాదం పొంచి ఉంది.

**ఈ జిల్లాలకు రెడ్ ఎలర్ట్**

బుధవారం రాత్రి నుంచి గురువారం వరకు ఆరు జిల్లాలకు రెడ్ ఎలర్ట్ ప్రకటించారు. మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట జిల్లాల్లో అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నట్లు భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.
ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, సూర్యాపేట జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయి. మిగిలిన జిల్లాల్లో ఓ మోస్తరు వానలు పడనున్నాయి.

## రైతులకు నష్టం జరగొద్దు

-మొదటిపేజీ తరువాయి

వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని చెప్పారు. నీటిపారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని చెప్పారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలన్నారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. తుపాను ప్రభావంతో వర్షపు నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున పురపాలక, గ్రామాల పారిశుధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. వైద్యారోగ్య శాఖ తగినన్ని మందులను అందుబాటులో ఉంచుకోవాలని, అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రాణ, ఆస్తి నష్టం, పశు నష్టం జరగకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో సాగాలని చెప్పారు. హైదరాబాద్‌లో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## క్యాంపులతో ఖతం

-మొదటిపేజీ తరువాయి

అనివార్యంగా అడవిని వీడుతున్నారు.

**పారా మిలిటరీని ఎదుర్కొనేలా..**

బస్తర్ అడవుల్లోకి పారా మిలిటరీ దళాలు అడుగుపెట్టగానే మావోయిస్టులు రక్షణ వ్యూహాలకు పదును పెట్టారు. జర్మన్ యుద్ధరీతులను అధ్యయనం చేసి వేగంగా బంకర్లు, బూబీట్రాప్స్ నిర్మాణాలను వంట పట్టించుకున్నారు. తమ బస(క్యాంప్)కు సంబంధించిన సమాచారం పోలీసులు, భద్రతా దళాలకు చేరిన తర్వాత వారు తమను చుట్టుముట్టేందుకు ఎంత సమయం పడుతుంది ? ఈ దాడి నుంచి తమను తాము రక్షించుకునేందుకు ఎంత సమయం అవసరం ? తప్పించుకున్న తర్వాత చెల్లాచెదురైన దళాలు 24 లేదా 72 గంటల్లోగా తిరిగి ఎక్కడ కలుసుకోవాలి ? అనే అంశాలపై అధ్యయనం చేశారు. చివరకు భద్రతాదళాలు కనీసం నాలుగు కిలోమీటర్ల పాటు అడవిలో నడిస్తే తప్ప తమను చేరుకోలేనంత దట్టమైన అడవిలోనే క్యాంప్‌లు ఏర్పాటు చేయాలనే నిర్ణయానికి వచ్చారు. ఈ నాలుగు కిలోమీటర్ల నడకలో ఉన్నప్పుడే భద్రతా దళాలపై అంబూష్ లు చేసే టెక్నిక్ నేర్చుకున్నారు. దీంతో యాంటీ నక్సల్స్ ఆపరేషన్స్‌లో భాగంగా అడవుల్లోకి వెళ్లిన బలగాలు అనేక సార్లు మావోయిస్టుల ఉచ్చులో చిక్కుకున్నాయి.

**కట్టుదిట్టం చేసినా..**

ఆపరేషన్ గ్రీన్‌హంట్ చేపట్టి పదేళ్లు దాటినా సానుకూల ఫలితం రాకపోవడంతో 2017లో ఆపరేషన్ సమాధాన్ (ఎస్%-%స్మార్ట్ లీడర్‌షిప్, ఏ%-%అగ్రెసివ్ స్ట్రాటజీ, ఎం%-% మోటివేషన్ అండ్ ట్రైనింగ్, ఏ%-%యాక్షనబుల్ ఇంటెలిజెన్స్, డీ%-%డ్యాష్ బోర్డ్ బేస్డ్ కీ రిజల్ట్ ఏరియా, హెచ్%-% హార్నెస్టింగ్ టెక్నాలజీ, ఏ%-%యాక్షన్ ప్లాన్, ఎన్%-%నో ఆక్సెస్ టు ఫైనాన్సింగ్ )ను కేంద్రం తెరపైకి తెచ్చిది. మావోయిస్టుల ఆర్థిక వనరులపై దెబ్బకొట్టడం, వారి స్థావరాలను కచ్చితంగా కనుక్కోవడం, ఔషధాలు అందకుండా చూడడం, మావోయిస్టుల్లోకి కొత్త రిక్రూట్‌మెంట్లు తగ్గించే పనిపై ఫోకస్ చేశారు. ఆఖరకు వాయుమార్గ దాడులకు తెర తీశారు. ఎన్ని చేసినా 2021 ఏప్రిల్‌లో తెర్రం దగ్గర జరిగిన దాడిలో 22 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లు చనిపోవడం భద్రతాదళాలకు పెద్ద ఎదురుదెబ్బగా నిలిచింది. మావోయిస్టులను ఎదుర్కొనేందుకు మరో కొత్త వ్యూహం భద్రతాదళాలకు అవసరమైంది.

**4 కి.మీ ప్లాన్**

మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ప్రతీ 4 కిలోమీటర్లకు ఒక పారామిలిటరీ క్యాంప్ ఏర్పాటు చేసే వ్యూహానికి శ్రీకారం చుట్టారు. దీని ప్రకారం అడవిలో క్యాంప్ ఏర్పాటు చేసి 24 గంటలూ జవాన్లు అక్కడే ఉన్నారు. క్యాంప్ చుట్టూ నాలుగు కి.మీ. పరిధిలో నిత్యం కూంబింగ్ చేశారు. క్యాంపుతోపాటే భారీ వాహనాలు తిరిగేలా తాత్కాలిక రోడ్లు, మొబైల్ టవర్లు, విద్యుత్ సౌకర్యం కల్పించారు. నెల రోజుల వ్యవధిలోనే ఆ ప్రాంతంపై పట్టు సాధించి అక్కడి నుంచి 4 కి.మీ. దూరంలో మావోలకు పట్టున్న ప్రాంతంలో మరో కొత్త క్యాంప్ (ఫార్వర్డ్ ఆపరేటింగ్ బ్లాక్, ఎఫ్ఓబీ) ఏర్పాటు చేశారు. ఇలా ప్రణాళికాయుతంగా ముందుకు సాగడంతో 2023 నాటికి 300 పైగా క్యాంపులు ఏర్పాటయ్యాయి. పరిస్థితులు తమకు అనుకూలంగా మారాయనే నమ్మకం రాగానే 2024 జనవరిలో ఆపరేషన్ కగార్ మొదలైంది. మావోయిస్టుల కదలికలపై మానవ, సాంకేతిక నిఘాతో కచ్చితమైన దాడులు జరిగాయి. ప్రతీ ఎన్‌కౌంటర్ మావోయిస్టులకు భారీ నష్టం చేస్తూ వచ్చింది. చివరకు ఆ పార్టీ సుప్రీం కమాండర్ నంబాల సైతం ప్రాణాలు కోల్పోయారు. ఆ తర్వాత జరిగిన పరిణామాల్లో ఓ వర్గం సాయుధ పోరాటానికి సెలవు ప్రకటించి ఆయుధాలతో లొంగిపోగా, మరికొందరు సాయుధ పోరాటానికి మద్దతు ఇస్తూనే పెరిగిన నిర్బంధం, అనారోగ్య సమస్యల కారణంగా వనం వీడాల్సి వస్తోంది.

## మంత్రివర్గంలోకి అజారుద్దీన్

-మొదటిపేజీ తరువాయి

అజారుద్దీన్ జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ తరపున పోటీ చేసి ఓడిపోయారు. ఆ ఎన్నికలో గెలిచిన ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఇక్కడ ఉప ఎన్నిక వచ్చింది. ఈ సీటు నుంచి గెలిస్తే మైనార్టీ కోటాలో మంత్రి పదవి దక్కే అవకాశం ఉండటంతో కాంగ్రెస్ టికెట్ కోసం అజారుద్దీన్ తీవ్రంగా ప్రయత్నించారు. సర్వేల నివేదికలు ఆయనకు అనుకూలంగా రాకపోవడంతో సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ అధిష్ఠానంతో చర్చలు జరిపి.. అజారుద్దీన్‌ను ఎమ్మెల్సీ చేసి, మంత్రివర్గంలోకి తీసుకోవాలని నిర్ణయించారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా టీజేఎస్ చీఫ్ కోదండరాం, అజారుద్దీన్ పేర్లను మంత్రివర్గంలో ఆమోదించి, గవర్నర్‌కు పంపారు. ఈ నియామకాలకు సంబంధించి సుప్రీంకోర్టు విచారణ నేపథ్యంలో ఆ ఫైలు గవర్నర్ వద్దే పెండింగ్‌లో ఉండిపోయింది. దీనితో అజారుద్దీన్‌కు మంత్రివర్గంలో స్థానం ఆలస్యమవుతూ వచ్చింది. ప్రస్తుతం ఉప ఎన్నిక జరుగుతున్న జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో సుమారు లక్ష మంది ముస్లిం ఓటర్లు ఉన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలోని మెజారిటీ ముస్లింలు కాంగ్రెస్‌కే మద్దతు పలికారు. కానీ రాష్ట్ర మంత్రివర్గంలో ఇప్పటివరకు మైనార్టీలకు చోటు లభించకపోవడంతో.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో వారి ఓట్లపై ప్రభావం చూపే ఆస్కారముందన్న భావన వ్యక్తమైంది. ఉప ఎన్నికలో మైనార్టీల ఓట్లు కీలకం కావడంతో అజారుద్దీన్‌ను కాస్త ముందుగానే మంత్రి మండలిలోకి తీసుకోవాలని అధిష్ఠానం అనుమతితో సీఎం రేవంత్ నిర్ణయించినట్టు తెలిసింది. ఈ మేరకు శుక్రవారం అజారుద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆయన ఖైరతాబాద్ నియోజకవర్గ ఓటరు కావడంతో.. ప్రమాణ స్వీకారం కోసం ఎన్నికల కమిషన్ అనుమతి తీసుకోవాల్సిన అవసరం లేదని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. కాగా, నిబంధనల ప్రకారం ప్రస్తుతం మంత్రివర్గంలో మరో ముగ్గురికి చోటు కల్పించేందుకు అవకాశం ఉంది. అజారుద్దీన్ మంత్రి అవుతుండటంతో.. మిగతా రెండు పదవులను డిసెంబర్‌లో భర్తీ చేసే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

**ఆరు నెలల్లో ఎమ్మెల్సీ అయితే చాలు!**

చట్టసభల్లో దేనిలోనూ సభ్యత్వం లేకుండా నేరుగా మంత్రి అవుతున్న అజారుద్దీన్.. నిబంధనల ప్రకారం ఆరు నెలల్లోగా శాసనసభ లేదా మండలిలో సభ్యుడు కావాల్సి ఉంటుంది. ప్రభుత్వం అజారుద్దీన్ గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ నియమించాలని ఇప్పటికే ప్రతిపాదించింది. ఈ అంశంపై సుప్రీంకోర్టు తీర్పు సానుకూలంగా వస్తే ఆయన ఎమ్మెల్సీ అవుతారు. ఒకవేళ ఆరు నెలల్లోపు తుది తీర్పు రాకున్నా, ప్రతికూలంగా వచ్చినా.. అజారుద్దీన్‌కు చట్టసభ సభ్యత్వం కోసం ప్రభుత్వం ఇతర మార్గాలను అనుసరించాల్సి వస్తుంది.

**సీఎంను కలిసిన మైనార్టీ సంఘాల నేతలు**

వివిధ మైనార్టీ సంఘాల నేతలు బుధవారం సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. మైనార్టీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నట్టు ప్రకటించారు. మైనార్టీ నేతలతో జరిగిన ఈ సమావేశంలో అజారుద్దీన్, మంత్రి వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంఐఎం ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

**రాష్ట్రంలో అర్హు లైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు**
**మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**
**రహ్మత్‌నగర్‌లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం**

బోరబండ



రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రథమ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే 4 లక్షలకు పైగా ఇళ్లు మంజూరు చేశామని, వాటిలో 3 లక్షలకు పైగా ఇళ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా రహ్మత్ నగర్ డివిజన్ కార్మికనగర్‌లో మంత్రి పొంగులేటి బుధవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణ ప్రాంతాల్లోని పేదలకు ప్రయోజనం కలిగేలా ఇందిరమ్మ ఇళ్ల నిబంధనలను సడలించినట్లు తెలిపారు. గత పదేళ్లుగా పేదల కోసం ఒక్క చిన్న ఇల్లు కూడా కట్టని కేసీఆర్.. కమీషన్లపై ఆశతో కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కట్టారని ఆరోపించారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధిలో అర్హులైన పేదలందరికీ పట్టాలిచ్చి ఇండ్లు కట్టిస్తామని ప్రకటించారు. అంతేగాక గత ప్రభుత్వ హయాం నుంచి అసంపూర్తిగా ఉండిపోయిన డబుల్ బెడ్రూం ఇండ్లను పూర్తిచేసి పేదలకు ఇస్తామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెసలో చేరిన 400 మందికి ప్రాతినిధ్యం వహిస్తున్న చేపల కృష్ణ, ఆనందరావు, ఫిలిం ఫెడరేషన్ నాయకుడు బసాడ కృష్ణ, లక్ష్మి తదితరులకు కాంగ్రెస్ కండువాలు కప్పి మంత్రి పార్టీలోకి స్వాగతించారు. ఓవైపు వర్షం పడుతున్నా మంత్రి తన ప్రచారాన్ని కొనసాగించారు. భారీవర్షం కురుస్తున్నా లెక్క చేయకుండా పెద్దఎత్తున ప్రజలు తరలి వచ్చి నృత్యాలు, బాణాసంచాతో మంత్రి పొంగులేటికి స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బాలు నాయక్, బీర్ల ఐలయ్య, వేముల వీరేశం, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, కార్పొరేషన్ల చైర్మన్లు మల్‌రెడ్డి రాంరెడ్డి, ఒబేదుల్లా కొత్వాల్, పటేల్ రమేష్ రెడ్డి, జెరిపెటి జైపాల్, మందుముల పరమేశ్వర్ రెడ్డి, డివిజన్ కార్పొరేటర్ సి.ఎన్.రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, పెద్దసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాజెక్టులకు మళ్లీ జలకళ

కేతేపల్లి/నాగార్జునసాగర్/బాల్కొండ/జగిత్యాల



విస్తారంగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రాజెక్టులు మళ్లీ జలకళను సంతరించుకున్నాయి. నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలంలోని మూసీ ప్రాజెక్టుకు ఎగువ నుంచి భారీగా వరద రాగా, బుధవారం ప్రాజెక్టు ఎనిమిది గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. 4.46 టీఎంసీల పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం గల మూసీ రిజర్వాయర్‌లో ప్రస్తుతం 4.09 టీఎంసీల నీరు నిల్వ ఉందని అధికారులు పేర్కొన్నారు. నాగార్జునసాగర్ జలాశయానికి 1,94,845 క్యూసెక్కుల వరద వస్తుండడంతో 20 క్రస్ట్‌గేట్లు, విద్యుదుత్పాదన ద్వారా 1,94,845 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కుడి, ఎడమ కాల్వ, వరద కాల్వకు, ఏఎమ్మార్పికి నీటి విడుదలను నిలిపివేశారు. సాగర్ జలాశయ గరిష్ట స్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 589.20 అడుగుల మేర నీరు ఉంది. మోంథా తుపాను ప్రభావంతో సాగర్ పరిసర ప్రాంతాల్లో 10 సెంటీమీటర్ల వర్షం కురిసింది. సాగర్ శివారులో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సరిహద్దులోని ఎత్తిపోతల వద్ద జలపాతం ఉధృతంగా పారుతోంది.

**బాబ్లీ గేట్ల మూసివేత**

శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ఎగువన మహారాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన బాబ్లీ ప్రాజెక్టు గేట్లను సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం బుధవారం త్రి సభ్య కమిటీ సభ్యుల సమక్షంలో మూసివేశారు. ప్రాజెక్టు గేట్లను జూలై 1 నుంచి అక్టోబర్ 28 వరకు తెరిచి ఉంచుతారు. ప్రతి ఏటా అక్టోబర్ 29న మూసివేస్తారు. అయితే ప్రాజెక్టుకు 14 గేట్లు ఉండగా, ఎగువ ప్రాంతం నుంచి వరద నీరు వస్తుండటంతో పది గేట్లను మాత్రమే మూసి వేసి మిగతా నాలుగు గేట్లను తెరిచి ఉంచి ఎస్సారెస్పీలోకి నీటి విడుదల చేస్తున్నారు. వరద నీటి ఆధారంగా నాలుగు గేట్ల మూసి వేత, ఓపెన్ ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ ఈఈ ఫ్రాంక్లిన్, ఎస్సారెస్పీ ఎస్ఈ జగదీశ్, నాందేడ్ ఈఈ సీఆర్ బన్సద్, ఏఈఈ రవి తదితరులు పాల్గొన్నారు.

# తనయుల కోసం సోనియా, లాలూ ఆరాటం

అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతుండటంతో బీహార్ రాష్ట్రంలో రాజకీయాలు వేడెక్కాయి. ప్రధాన పార్టీలు గెలుపే లక్ష్యంగా ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఈ క్రమంలో పార్టీల నేతలు ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకుంటున్నారు. ఇక ప్రతిపక్ష కూటమి మహాగర్‌బంధన్ సీఎం అభ్యర్థిగా తేజస్వీయాదవ్ పేరును ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, ఎన్డీయే కూటమి మాత్రం ఇప్పటి వరకూ సీఎం అభ్యర్థిని ప్రకటించలేదు. దీంతో ఎన్డీయే కూటమి సీఎం అభ్యర్థి ఎవరన్నదానిపై తీవ్రంగా చర్చ జరుగుతోంది. దీనిపై ప్రతిపక్ష కూటమి పార్టీల నేతలు బీజేపీ, జేడీయూ లక్ష్యంగా విమర్శలకు ఎక్కుపెట్టాయి. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీల విమర్శలకు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా కౌంటర్ ఇచ్చారు. బీహార్‌లో దర్భంగాలో బుధవారం జరిగిన ర్యాలీలో అమిత్ షా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఏ సీటూ ఖాళీగా లేదని వ్యాఖ్యానించారు. కేంద్రంలో ప్రధానిగా నరేంద్రమోదీ ఉంటారన్నారు. బీహార్ ముఖ్యమంత్రిగా నీతీశ్ కుమార్ కొనసాగుతారని స్పష్టం చేశారు. బీహార్ ఎన్నికలు రెండు విడతల్లో జరగనున్న విషయం తెలిసిందే. నవంబర్ 6న తొలి విడత, నవంబర్ 11న రెండో విడత ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు ఉంటుంది.



**లాలూయాదవ్, రాహుల్‌గాంధీ అక్రమార్కులకు రక్షకులు**

ఆర్జేడీ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్‌గాంధీ అక్రమార్కులకు రక్షకులుగా ఉంటున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా విమర్శించారు. ఓటర్ల జాబితాలో అక్రమంగా చేరినవాళ్లను తొలగించవద్దని వారు డిమాండ్ చేస్తున్నారని మండిపడ్డారు. బెగుసరాయ్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో అమిత్ షా ప్రసంగించారు. దేశంలో అక్రమంగా చొరబడి ఓటర్ల జాబితాల్లో పేర్లు నమోదు చేసుకున్నవారిని తొలగించాలా.. వద్దా..? అని ఓటర్లను ఉద్దేశించి షా ప్రశ్నించారు. యావత్ బీహార్‌ను ఇస్లామిక్ రాష్ట్రంగా మార్చాలనే లక్ష్యంతో ఇక్కడ పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా పురుడుపోసుకుందని షా ఆరోపించారు. కానీ ప్రధాని నరేంద్రమోదీ దేశవ్యాప్తంగా 100 ప్రదేశాల్లో సోదాలు చేయించి పీఎఫ్ఐ సభ్యులను అరెస్ట్ చేయించారని, అందరినీ జైల్లో పెట్టించారని అమిత్ షా తెలిపారు. మీరంతా ఆ పీఎఫ్ఐ సభ్యులను వదిలిపెట్టాలని కోరుకుంటున్నారా..? అని ఓటర్లను ప్రశ్నించారు. పీఎఫ్ఐ అనేది జాతి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే సంస్థ అని, అందుకే ప్రధాని మోదీ ఆ సంస్థపై నిషేధం విధించారని తెలిపారు. కానీ ఇప్పుడు లాలూ ప్రసాద్ యాదవ్ పీఎఫ్ఐ సభ్యులను పగటి కలల్లో విహరింప జేస్తున్నారని, తాము అధికారంలోకి రాగానే మిమ్మల్ని జైళ్ల నుంచి విడుదల చేస్తామని వారికి హామీ ఇచ్చారని అమిత్ షా ఆరోపించారు. కానీ ప్రధాని మోదీ మాత్రం భారత భూభాగంపైన ఉగ్రవాదాన్ని, నక్సలిజాన్ని తుడిచిపెట్టే పనిలో ఉన్నారని చెప్పారు. వచ్చే ఏడాది మార్చి 31 కల్లా దేశంలో నక్సలిజం అంతం కాబోతోందని అన్నారు.

# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

**సుక్మా(బీజాపూర్):** మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. వరుస లొంగుబాటు చర్యల్లో భాగంగా తాజాగా భారీ సంఖ్యలో మావోయిస్టులు బుధవారం(అక్టోబర్ 29వ తేదీ) లొంగిపోయారు. బీజాపూర్ జిల్లాలో 51 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరిలో 9 మంది మహిళలు కూడా ఉన్నారు. అయితే కాంకేర్ జిల్లాలో 21 మంది మావోయిస్టులు లొంగిపోయారు. దాంతో ఈరోజు 72 మంది మావోయిస్టులు లొంగిపోయారు. గత కొన్నిరోజులుగా మావోయిస్టుల లొంగుబాటు పరంపర కొనసాగుతోంది. మావోయిస్టు కీలక నేతల దగ్గర్నుంచీ కింది స్థాయిలో పని చేసే వరకూ చూస్తూ ప్రతీ రోజూ లొంగిపోతూనే ఉన్నారు. నిన్న( మంగళవారం, అక్టోబర్ 28వ తేదీ) పుల్లూరు ప్రసాద్‌రావు అలియాస్ చంద్రన్న, బండి ప్రకాష్‌లు లొంగిపోయారు. తెలంగాణ ఎస్ఐబీ (ప్రత్యేక ఇంటెలిజెన్స్ బ్యూరో) చేపట్టిన కీలక ఆపరేషన్‌లో ఈ ఇద్దరు మావోయిస్టు కీలక నేతలు లొంగిపోయారు. ఆ పార్టీ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ అభయ్, తక్కళ్ళపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్నలు కొన్ని రోజుల క్రితం లొంగిపోయారు. మావోయిస్టు పార్టీలో కీలక నేతలుగా ఉన్న వీరు లొంగిపోయిన తర్వాత వందల సంఖ్యలో మావోయిస్టులు సైతం వారి వారిప్రాంతాల్లో పోలీసుల ఎదుట లొంగిపోతూ వస్తున్నారు. కేంద్ర బలగాలు చేపట్టిన ఆపరేషన్ కగార్ సక్సెస్ కావడంతో మావోయిస్టులు తమ ఆయుధాల్ని వీడి



జనజీవన స్రవంతిలోకి వస్తున్నారు. కాగా, దండకారణ్యంలో పరిస్థితులు తమకు అనుకూలంగా మారాయనే నమ్మకం రాగానే 2024 జనవరిలో ఆపరేషన్ కగార్ మొదలైంది. దళాల కదలికలపై మానవ, సాంకేతిక నిఘాతో కచ్చితమైన దాడులు చేయడం మొదలైంది. అప్పటి నుంచి ప్రతీ ఎన్‌కౌంటర్ మావోయిస్టులకు భారీ నష్టం చేస్తూ వచ్చింది. చివరకు ఆ పార్టీలో ఓ వర్గం సాయుధ పోరాటానికి సెలవు ప్రకటించి లొంగుబాటుకు సిద్ధం కావాల్సి వచ్చింది. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలన్నీ మావోయిస్టులకు అనుకూలంగా లేకపోవడంతో వారు లొంగిపోక తప్పడం లేదనేది అంగీకరించాల్సిన విషయం.

# కోట్లు కుమ్మరించారు.. ఢిల్లీలో వర్షం కురవలేదు

**ఢిల్లీ:** ఢిల్లీలో క్లౌడ్ సీడింగ్‌కు బ్రేక్ పడింది. కాలుష్య రాజధానిగా మారిన ఢిల్లీలో వాయు కాలుష్య భూతాన్ని తరిమి కొట్టాలని రేఖా గుప్తా సారథ్యంలోని ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన క్లౌడ్ సీడింగ్ ఫెయిల్ అయ్యింది. మేఘాలను చల్లబరిచి వర్షింపజేసే రసాయనాలను చల్లే విమానాలను రంగంలోకి దింపింది. ఐఐటీ–కాన్పూర్ సహకారం, సమన్వయంతో నిన్న (అక్టోబర్ 28, మంగళవారం) రాజధానిలో మేఘావృత గగనతలంలో మేఘమథన క్రతువుకు శ్రీకారం చుట్టింది. మరికొన్ని రోజుల పాటు ఈ విమానాలు రసాయనాలను వెదజల్లే ప్రక్రియ కొనసాగుతుందని కూడా ప్రభుత్వం వెల్లడించింది. అయితే, మేఘాల్లో తగినంత తేమ లేకపోవడంతో వర్షం కురవలేదు. దీంతో ఈ ప్రక్రియను రాష్ట ప్రభుత్వం నిలిపివేసింది. ఢిల్లీలో కాలుష్య నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు సాగిస్తోంది. వర్షించని మేఘాల నుంచి చినుకులు కురిసేలా చేసే ఈ ప్రక్రియను సాధారణంగా క్లౌడ్–సీడింగ్ అంటారు. ఇందుకోసం ప్రభుత్వం సుమారు రూ.3.21 కోట్లు కేటాయించింది. అయితే, ఇది వాయు కాలుష్యానికి తాత్కాలిక ఉపశమనంగా పనిచేస్తుందని, ఖరీదైన ఈ ప్రక్రియను శాశ్వత పరిష్కారంగా భావించకూడదని పలువురు పర్యావరణవేత్తలు అంటున్నారు. ఐఐటీ కాన్పూర్ డైరెక్టర్ మనీంద్ర అగర్వాల్ ఇవాళ(బుధవారం) మీడియాతో మాట్లాడుతూ.. క్లౌడ్ సీడింగ్ ప్రయోగం ద్వారా కృత్రిమ వర్షం రాలేదు కానీ భవిష్యత్తు ప్రయత్నాలకు ముఖ్యమైన సమాచారం లభించిందని తెలిపారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన 15 మానిటరింగ్ స్టేషన్ల ద్వారా సేకరించిన





డేటా ప్రకారం, %ూవీ 2.5,ూవీ% 10 మలినాల స్థాయిల్లో 6%-%10 శాతం తగ్గుదల కనిపించిందని ఆయన చెప్పారు. కాగా, ఢిల్లీ స్థానిక ప్రాంతాలను కృత్రిమ వర్షాలతో తడిసి ముద్దచేసేందుకు ప్రత్యేక విమానాలు మంగళవారం(అక్టోబర్ 28) కాన్పూర్ నుంచి బయల్దేరాయి. ఢిల్లీలోని బురారీ, నార్త్ కరోల్ బాగ్, మయూర్ విహార్ వంటి ప్రాంతాల మీది మేఘాలపై ఈ విమానాలు సిల్వర్ అయోడైడ్, సోడియం క్లోరైడ్ మిశ్రమాలను చల్లాయి. దాదాపు 20 శాతం తేమ ఉన్న మేఘాలను కృత్రిమ వర్షాల కోసం ఎంపిక చేశారు. సెస్నా రకం విమానం ఒక్కోటి 2%-%2.5 కేజీల బరువైన రసాయన మిశ్రమాన్ని వేర్వేరు చోట్ల వెదజల్లింది. దాదాపు 8 ప్రాంతాల్లో క్లౌడ్%-%సీడింగ్‌ను చేపట్టారు.



## ప్రైవేటు బస్సులో రూ.కోటి సీజ్

**బెంగళూరు:** గోవా నుంచి బెంగళూరుకు అక్రమంగా ప్రైవేట్ బస్సులో కోటి రూపాయలను తరలిస్తుండగా ఉత్తర కన్నడ జిల్లా కారవార%-%గోవా సరిహద్దులోని మజాళి చెక్‌పోస్ట్‌లో పోలీసులు పట్టుకున్నారు. చెక్‌పోస్టులో పోలీసులు తనిఖీలు చేయగా గోనె సంచిలో దాచిన నోట్ల కట్టలు లభించాయి. బెంగళూరుకు చెందిన కల్లేశ, రాజస్థాన్‌కు చెందిన బమరరామ్‌లు ఈ డబ్బు తరలిస్తున్నారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. కల్లేశ, బరమరామ్‌లు గోవాలో ఓ వ్యక్తి నుంచి నగదు తీసుకొని బెంగళూరుకు తీసుకెళుతున్నట్లు చెప్పారు. చిత్తాకుల పోలీసులు నగదు స్వాధీనం చేసుకోని కేసు నమోదు చేశారు.

## రఫేల్‌లో రాష్ట్రపతి గగన విహారం



అంబాలా

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము శత్రు భీకర రఫేల్ యుద్ధ విమానంలో బుధవారం గగన విహారం చేశారు. హరియాణాలోని అంబాలాలో ఉన్న భారత వాయుసేన (ఐఏఎఫ్) స్థావరం నుంచి ఈ యుద్ధ విమానంలో నింగిలోకి దూసుకెళ్లిన ఆమె.. దాదాపు 30 నిమిషాల్లో 200 కిలోమీటర్ల మేర దూరం ప్రయాణించారు. దీంతో– వాయుసేనకు చెందిన రెండు వేర్వేరు యుద్ధ విమానాల్లో ప్రయాణించిన తొలి రాష్ట్రపతిగా ముర్ము చరిత్ర సృష్టించారు. 2023 ఏప్రిల్‌లో ఆమె అస్సాంలోని తేజ్‌పుర్ నుంచి సుఖోయ్ 30 ఎంకేఐ యుద్ధ విమానంలో గగన విహారం చేసిన సంగతి గమనార్హం. 2006 జూన్‌లో అప్పటి రాష్ట్రపతి అబ్దుల్ కలాం, 2009 నవంబరులో అప్పటి దేశ ప్రథమ పౌరురాలు ప్రతిభాపాటిల్ సుఖోయ్ 30 ఎంకేఐ యుద్ధ విమానాల్లో ప్రయాణించారు.

**జీ సూట్‌లో.. సన్‌గ్లాసెస్‌తో..**

త్రివిధ దళాల సుప్రీం కమాండర్ అయిన ముర్ము.. రఫేల్‌లో విహరించడానికి ముందు అంబాలాలో గౌరవ వందనం స్వీకరించారు. జీ సూట్‌లో, సన్‌గ్లాసెస్ ధరించి, చేతిలో హెల్మెట్ పట్టుకుని పైలట్‌తో ఫొటోలు దిగారు. మన దేశంలో రఫేల్ యుద్ధ విమాన తొలి మహిళా పైలట్‌గా ఖ్యాతికెక్కిన స్క్వాడ్రన్ లీడర్ శివాంగీ సింగ్ కూడా రాష్ట్రపతితో ఫొటోలకు పోజిచ్చారు. ముర్ము ప్రయాణించిన యుద్ధ విమానాన్ని గ్రూప్ కెప్టెన్ అమిత్ గెహానీ నడిపారు. ఉదయం 11:27 నిమిషాలకు అది టేకాఫ్ అయింది. ప్రయాణంలో సముద్ర మట్టం నుంచి 15 వేల అడుగుల ఎత్తు వరకు చేరుకుంది. దాదాపు గంటకు 700 కిలోమీటర్ల గరిష్ఠ వేగంతో దూసుకెళ్లింది. రఫేల్‌లో రాష్ట్రపతి విహారాన్ని స్వయంగా పర్యవేక్షించిన ఎయిర్ చీఫ్ మార్షల్ ఎ.పి.సింగ్ అంబాలా స్థావరం నుంచే మరో విమానంలో ప్రయాణించారు. రఫేల్‌లో ప్రయాణంపై రాష్ట్రపతి స్పందిస్తూ.. ఇది తనకు మరువలేని అనుభూతి అని పేర్కొన్నారు. దేశ రక్షణ సామర్థ్యాలపై తన విశ్వాసాన్ని ఈ విహారం మరింతగా ఇనుమడింపజేసిందన్నారు. సందర్శకుల పుస్తకంలో ఈ మేరకు సందేశంతో తన ఆనందాన్ని పంచుకున్నారు. ఈ ఏడాది మేలో ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా.. పాక్‌లోని ఉగ్రవాద శిబిరాలపై రఫేల్ జెట్లతో భారత్ దాడులు జరిపింది. ఈ యుద్ధ విమానంలో ప్రస్తుతం రాష్ట్రపతి గగన విహారం చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## ఓట్ల కోసం మోదీ దేనికైనా రెడీ



ముజఫ్ఫర్‌పుర్/ దర్భంగా

ఓట్ల కోసం ప్రధాని మోదీ ఏం చేయడానికైనా వెనకాడబోరని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ధ్వజమెత్తారు. బుధవారం బిహార్‌లో శాసనసభ ఎన్నికల ప్రచారాన్ని ఆయన ప్రారంభించారు. ఇండియా కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థి, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్‌తో కలిసి ముజఫ్ఫర్‌పుర్, దర్భంగా జిల్లాల్లో సభలను ఉద్దేశించి ప్రసంగించారు. “ఛఠ్ పూజ నిర్వహించేందుకు మోదీ యమునా నదీ స్నానానికి వెళ్తున్నారంటూ జరిగిన డ్రామాను చూసే ఉంటారు. పూర్తిగా కలుషితమైన యమునా నదిలో ఆయన స్నానం ఆచరించడానికి శుద్ధ జలాలతో ప్రత్యేక ఏర్పాటు చేశారన్న విషయం బయటకు రావడంతో ఆ కార్యక్రమాన్ని రద్దు చేసుకున్నారు. ఎలాంటి డ్రామాకైనా ఆయన సిద్ధమే. నృత్యం చేస్తే మీకే ఓటేస్తామని చెప్పండి.. మోదీ వెంటనే భరతనాట్యం చేసి చూపుతారు” అని రాహుల్ ఎద్దేవా చేశారు. తేజస్వీ యాదవ్ నేతృత్వంలో కొత్త ప్రభుత్వం ఈసారి బిహార్‌లో ఏర్పాటు కాబోతోందని రాహుల్ జోస్యం చెప్పారు. “మీరు (మోదీ) ధరించే దుస్తులపై మేడిన్ చైనా అనే లేబుల్ ఉంటుంది. మేడిన్ బిహార్ అనే లేబుల్ ఉన్న దుస్తులు మీరు ధరిస్తే చూడాలనుకుంటున్నాను. పాక్ విషయంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెబుతున్నది అబద్ధమైతే ఆ విషయాన్ని ఆయనకు చెప్పే ధైర్యం మోదీకి లేదు. ప్రధాని ఎలా ఉండాలో మా నానమ్మ ఇందిరాగాంధీని చూసి తెలుసుకోండి” అని సూచించారు. మహాగఠ్‌బంధన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని తేజస్వి హామీ ఇచ్చారు.

## రజనీ రిటైర్మెంట్...

చెన్నై

74 ఏళ్ళ వయస్సు లో కూడా స్టార్ హీరోలతో సరిసమానంగా బాక్స్ ఆఫీస్ రికార్డ్స్ ని పాన్ ఇండియా లెవెల్ లో బద్దలు కొడుతూ ముందుకు దూసుకెళుతున్న ఏకైక సూపర్ స్టార్ రజినీకాంత్ మాత్రమే. ఇండియా లో ఎంతో మంది సూపర్ స్టార్స్ రావొచ్చు, వెళ్లొచ్చు, కానీ రజినీకాంత్ లాంటి సూపర్ స్టార్ ని భవిష్యత్తులో మరొకరిని చూడలేము. అలాంటి హిస్టరీ ని క్రియేట్ చేసిన రజినీకాంత్ ఫిల్మోగ్రఫీ కి త్వరలోనే ఎండ్ కార్డు పడబోతుందా అంటే అవుననే అంటున్నాయి కోలీవుడ్ వర్గాలు. ప్రస్తుతం చేతిలో ఉన్న సినిమాలను పూర్తి చేసి, శాశ్వతంగా సినీ కెరీర్ నుండి తప్పుకొని, హిమాలయాల్లో శేష జీవితాన్ని గడపాలని రజినీకాంత్ నిర్ణయం తీసుకున్నట్టు కోలీవుడ్ వర్గాల్లో జోరుగా ఒక ప్రచారం జరుగుతుంది. ఈ ఏడాది రజినీకాంత్ నుండి 'కూలీ' అనే చిత్రం విడుదలైందిఈ సినిమాకు డివైడ్ టాక్ వచ్చినప్పటికీ కూడా 520 కోట్ల రూపాయలకు పైగా గ్రాస్ వసూళ్లను రాబట్టింది. ఈ చిత్రం తర్వాత ఆయన 'జైలర్ 2' చేస్తున్నాడు. శరవేగంగా షూటింగ్ కార్యక్రమాలను జరుపుకుంటున్న ఈ చిత్రం కోసం ఇండియా మొత్తం ఎదురు చూస్తోంది. ఈ సినిమా పూర్తి అయ్యాక, కమల్ హాసన్ తో కలిసి ఆయన ఒక మల్టీస్టారర్ చిత్రం చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసాడు. కథ సిద్దమైంది,కానీ దర్శకుడు ఎవరు అనే విషయం లో నిన్న మొన్నటి వరకు చిన్నపాటి అయ్యోమయ్యం ఉండేది. మొదట్లో ఈ చిత్రాన్ని లోకేష్ కనకరాజ్ తెరకెక్కిస్తాడని అనుకున్నారు, కానీ ఆయన అందుకు అంగీకరించలేదు. ఆ తర్వాత డ్యూడ్ మూవీ హీరో ప్రదీప్ రంగనాథన్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తాడనే ప్రచారం జరిగింది. దీనికి ప్రదీప్ స్పందిస్తూ తన ఫోకస్ మొత్తం ఇప్పుడు నటన పైనే ఉంది, దర్శకత్వం వహించే ఛాన్స్ లేదని తేల్చి చెప్పాడు.

# అన్నదాతలకు ఆందోళన వద్దు చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం?

**వనపర్తి ఎమ్మెల్యే మేఘ రెడ్డి**

**వనపర్తి :** అన్నదాతలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చివరి దాన్యపు గింజ వరకు కొనుగోలు చేస్తామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి స్పష్టం చేశారు.వనపర్తి జిల్లా పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు.జిల్లా మొత్తంలో మొదటి విడతగా 396 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఇందులో మహిళా సంఘాల ద్వారా 170 కేంద్రాలు.ఖంఅూ ద్వారా 218 కేంద్రాలు. మెప్మా ద్వారా 8 కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. బుధవారం పెద్దమందడి మండలం వెల్టూరు, చిట్యాల సమీపంలోని వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో ఆయన ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చే అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వరూప, మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మాజీ సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, శంకర్ నాయక్, సింగల్ విండో అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, రఘుపతిరావు, మాజీ



మున్సిపల్ వైస్ చైర్మన్ బి కృష్ణ, పట్టణ ప్రముఖ వైద్యులు, పగిడాల శ్రీనివాస్ రెడ్డి, ఎత్తం రవి, లక్కాకుల సతీష్, గోపాల్పేట ఉమ్మడి మండలాల ఇంచార్జ్ సత్యశీలారెడ్డి పట్టణ మాజీ కౌన్సిలర్లు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, జిల్లా అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా సంఘాల సభ్యురాలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బీడీ కార్మికులకు కనీస పెన్షన్ ఐదు వేలు పెంచాలన్న ప్రతిపాదనను వెంటనే కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలి

**కోరుట్ల:** బీడీ కార్మికులకు కనీస పెన్షన్ 1,000 నుండి 5,000 రూపాయలకు పెంచాలన్న ప్రతిపాదన పై ఈపీఎఫ్ఓ ట్రస్ట్ బోర్డు తాజా సమావేశంలో చర్చించక పోవడంపై తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి. గోవర్ధన్ సుతారి రాములు కార్మికుల చేత ఆందోళనకు దిగుతామని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. బుధవారం తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం జిల్లాలోని కోరుట్ల డివిజన్ కేంద్రంలో గల సి. ప్రభాకర్ భవన్ ఏఐటీయూసీ కార్యాలయంలో సభ జరిగింది.ఈసంధర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ 6.5 కోట్ల మంది ఎఫ్ సభ్యులకు వెంటనే కేంద్ర కార్మిక ఉపాధి కల్పన మంత్రి మన్సుక్ మాడవియ స్పందించి కేంద్ర మంత్రివర్గంలో చర్చించి ఆమోదం తెలపాలని లేకుంటే డిసెంబర్ రెండో వారంలో చలో ఢిల్లీ కార్యక్రమం కార్మికుల చేత చేపడతామని హెచ్చరించారు ఈ బీడీ పరిశ్రమలోని లక్షలాదిమంది బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ సమావేశం సుదీర్ఘంగా చర్చించుటకు ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బాలరాజు విలాస్ హాజరై దశ దిశ నిర్దేశించారు. ఈ బీడీ పరిశ్రమలోని లక్షలాదిమంది బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు ప్రధానంగా ఈపీఎఫ్ సంస్థ నుండి పదవి విరమణ పొందిన బీడీ కార్మికులకు కనీస పెన్షన్ వెయ్యి రూపాయల నుండి 5 వేలు రూపాయలకు పెంచుతామన్న ఈపీఎఫ్ ట్రస్ట్ బోర్డు నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలన్నారు బీడీ పరిశ్రమలు తరలిపోకుండా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో కనీస వేతనం వ్యత్యాసం లేకుండా 1,000 బీడీలకు 300 రూపాయలు ఒకే విధమైన కూలీ చెల్లించాలన్నారు. ఈ బీడీ పరిశ్రమలలో కాంట్రాక్టు సిస్టంను రద్దు చేయాలని పీఎఫ్ నెంబర్ ఉంది సర్వీసులో ఉండి పదవి




విరమణ పొందిన ప్రతి బీడీ కార్మికురాలకు హాజరు దినాలతో సంబంధం లేకుండా వ్యత్యాసం చూపకుండా గ్రాట్యూటీ ఇవ్వాలన్నారు. బీడీ పరిశ్రమంలోని అన్ని రకాల కేటగిరీలకు జీఎస్టీ ని తగ్గించాలని బీడీ కట్టలపై భయంకరమైన గుర్తులను తగ్గించాలని డిమాండ్ చేశారు. అలాగే సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగించాలని కార్మికులపై యజమాన్యం శ్రమదోపిడిని అరికట్టాలని నెలలో 26 రోజుల పని దినం కల్పించాలని బీడీలు చుట్టే కార్మికులందరికీ పిఎఫ్ నెంబర్ల సౌకర్యం కల్పించాలని తదితర సమస్యలపై రానున్న రోజుల్లో ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేస్తామని ఈ సమావేశంలో తీర్మానించారు. ఈ సమస్యలపై దేశవ్యాప్తంగా బీడీ పరిశ్రమ నెలకొన్న పట్నాలు రాష్ట్రాల నుండి యూనియన్ ప్రతినిధులు తెలంగాణకు వస్తున్నారని తెలిపారు.. ఆలిండియా బీడీ సిగార్ అండ్ టొబాకో వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సమావేశం నవంబర్ 29, 30 తేదీలలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ పట్టణంలో జరపతల పెట్టినామన్నారు. 29న జరిగే భారీ ప్రదర్శన బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎండి. మౌలానా,రాష్ట్ర ఉపాధ్యక్షులు కొక్కుల శాంత, కెవి అనసూర్య, పూల గోదావరి, సహాయ కార్యదర్శి బత్తిని సదానందం, ఎస్ భానుచందర్, ఎండి ముక్రం, కడారి రాములు, హజ్జ వేణు, ఏన్నం రాధా, ఆది రంగారెడ్డి, అన్నం రాదా, సుంకలపల్లి శాంతవ్వ, అందే వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# గరీమా అగ్రవాల్‌కు ఆత్మీయ వీడ్కోలు

**సిద్దిపేట :** ఉత్తమ అధికారిగా ప్రజలకు సేవలందించడంలో గరీమ అగ్రవాల్ ఎప్పుడు ముందుంటారని జిల్లా కలెక్టర్ కే.హైమావతి అన్నారు రాజన్న సిరిసిల్ల జిల్లాకు అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గా బదిలీపై వెళ్లి రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమ అగ్రవాల్ కు కలెక్టరేట్ లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ కే.హైమావతి బదిలీపై వెల్లిన జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగ్రవాల్ చీరతో సన్మానించి మాట్లాడుతూ. నేను జిల్లా కలెక్టర్ గా వచ్చేటప్పుడు ముందుగానే గరీమ అగ్రవాల్ పరిపాలన దక్షత గురించి విన్నానని నేను కలెక్టర్ గా పనిచేస్తున్న ఈ నాలుగు నెలల కాలంలో పరిపాలనలో ఎంతో తోడ్పాటున అందించారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, వనమహోస్తవం, మంత్రుల పర్యటన, స్థానిక సంస్థల ఎన్నికల ప్రిపరేషన్ లతో పాటు ఏ పని చెప్పినా కాదు అనకుండా పనిచేశారని అన్నారు. రూల్స్ ప్రకారం విధులు నిర్వహించడంలో మంచి సామర్థ్యం ఉన్న గరీమ అగ్రవాల్ ఉత్తమమైన అధికారిగా ప్రజలకు సేవలందించడంలో ఎప్పుడు ముందుంటుందని అన్నారు. గరీమ అగ్రవాల్ భవిష్యత్తులో చేయబోయే అన్ని స్థాయిల విధులలో ఇక్కడిలాగే మంచి పేరు తెచ్చుకొని పేద ప్రజలకు మంచి సేవలు అందించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. బదిలి పై వెళ్లిన జిల్లా అదనపు గరీమ అగ్రవాల్ మాట్లాడుతూ. వృత్తిపరంగా, వ్యక్తిగతంగా సిద్దిపేట జిల్లాలో తనకు మంచి అనుబంధం మరియు మర్చిపోలేని స్మృతులు ఉన్నాయని అన్నారు. వృత్తిపరంగా దుబ్బాక రిటర్నింగ్ అధికారిక అసెంబ్లీ ఎన్నికలు, ఋతుప్రేమ, స్టీల్ బ్యాంక్, ప్రజాపాలన, ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ గ్యారంటీ పథకాల అమలు, హుస్నాబాద్ ఎల్లమ్మ



చెరువు అభివృద్ధి లాంటి ప్రతిష్టాత్మక కార్యక్రమాలు, జిల్లా కలెక్టర్లు ప్రశాంత్ పాటిల్, మను చౌదరి, కే. హైమావతి లతో మార్గదర్శకంలో పనిచేయడం పరిపాలనలో మంచి అనుభవాన్ని ఇచ్చిందని అన్నారు. వ్యక్తిగత జీవితంలో మా స్వస్థలానికి 700 కిలో మీటర్ల దూరంలో ఉన్నా అలాంటి ఫీలింగ్ కలుగ కుండా జిల్లా అధికారులు నాకు సీమంతం నిర్వహించడం, మంచి మనసు గల అధికారులతో, జిల్లా ప్రజలతో పనిచేయడం మంచి అనుభూతిని ఇచ్చిందని అన్నారు. జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓ లు అందరూ హార్ట్ ఫుల్ గా పనిచేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు బదిలీపై వెళ్లిన గరీమా అగ్రవాల్ ను సన్మానించి వారు జిల్లాలో అందించిన సేవలను కొనియాడి వారికి ఆమెతో గల వృత్తిపరమైన అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. జిల్లాలో ప్రత్యేకమైన రుతుప్రేమ, స్టీల్ బ్యాంక్ లాంటి ప్రోగ్రాంలు జిల్లాలో విజయవంతంగా నిర్వహించడంలో ఆమె పాత్ర ముఖ్యమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ అబ్దుల్ హమీద్, ఆర్డీవోలు, వివిధ శాఖ జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న హారిక నాయుడు...



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ అక్టోబర్ 29** తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఓ బి సి ఉపాధ్యక్షురాలు హారిక నాయుడు పలు గ్రామాల్లో మండలాల్లో హాజరై కేక్ కట్ చేసి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి శుభకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అమె పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రజల మనిషి అని ఇందిరమ్మ ఇండ్లు భూ భారతి చట్టాలతో తెలంగాణ రాష్ట్రంలో ఉదయించే సూర్యుడిల పేద ప్రజల హృదయాల్లో వెలుగులు నింపారు అని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికితన వంతు కృషి చేస్తూ తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుని ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న మహోన్నతమైన వ్యక్తి పొంగులేటి అని ప్రజల పెద్ద కొడుకుగా ఉండి వారి కష్టాలను తీరుస్తున్నారని ఆమె అన్నారు.

## కళ్యాణ్ నగర్ కాలనీ సీనియర్ సీటిజన్స్ తో సమావేశమైన వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు ..

పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,మట్టా దయానంద్..




**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ అక్టోబర్ 29** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో వెంగళరావు నగర్ డివిజన్ పరిధిలోని కళ్యాణ్ నగర్,ఎజీ కాలనీ వాసులతో వికాసపూర్ కల్చరల్ సోసైటీ సభ్యులతో వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు సమావేశం ఏర్పాటు చేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు..ఉప ఎన్నికల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలిపించినట్లేతే ఈ ప్రాంత అభివృద్ధికి సహాకారం చేస్తామని చెప్పారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్, స్థానిక నాయకులు వెంకటరెడ్డి, ఇస్మాయిల్,తేజ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం నియోజకవర్గం ప్రజలకి నమస్కారం

మోంథా తుపాను ప్రభావం తీవ్రంగా ఉంది, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

మహమ్మద్ జావీద్..



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ అక్టోబర్ 29** ...మోంథా తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు పీసీసీ మెంబర్ మహమ్మద్ జావీద్ సూచనలు చేసారు..ప్రజలు సాధ్యమైనంత వరకు ఇళ్ల నుంచి బయటకు రాకుండా ఉండాలని కోరారు.. అత్యవసర పరిస్థితుల్లో అధికారులకు సమాచారం ఆయన సూచించారు.. మత్స్యకారులు చేపల వేటకు, పశువులను ఏరులలోకి చెరువులోకి తీసుకువెళ్ళొద్దన్నారు. . ప్రజలు అవసరమయితే తప్ప ప్రయాణాలు చేయాలని, రాత్రి వేళల్లో వర్ష ప్రభావంతో వచ్చే వరద ఉధృతిని అంచనా వేసుకొని అప్రమత్తంగా ఉండాలన్నారు..విద్యుత్ స్తంభాలకు,విద్యుత్ ఉపకరణాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు.. ఆగరాదు ఖమ్మం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలని వాళ్లకు తగిన విధంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పొంగిపోర్లుతున్న వాగులు, వంకలు

**ఖమ్మం :** మొంథా తుఫాన్ ప్రభావంతో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం కురుస్తుంది. ఈ నేపథ్యంలో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు భారీగా చేరింది. ఖమ్మం పాత బస్ స్టేషన్ పరిసర ప్రాంతాలు చెరువును తలపిం చేలా మారింది. మోకాళ్ళ లోతు నీరు నిలిచిపోవడంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొణిజర్ల మండలం అంజనాపురం సమీపంలో నిమ్మవాగు రోడ్డుపై ఉదృతంగా ప్రవహిస్తుంది. అక్కడ నుండి ప్రయాణిస్తున్న డీసీఎం వ్యామ్ వరదలో కొట్టుకుపోయింది. డ్రైవర్ కూడా గల్లంతైయ్యాడు. నగరంలోని బైపాస్ రోడ్డులో వరదనీరు భారీగా నిలిపోయింది. అనేక ప్రాంతాలకు వరద నీరు చేరింది.. మరోవైపు భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలని మంత్రులు పొంగులేటి, తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు..

## భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎస్ ఎం. విజయ్ కుమార్**

**సిద్దిపేట :** మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నం దున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎస్ ఎం. విజయ్ కుమార్ సూచిం చారు. జిల్లాలో వర్షాలతో ఎవ్వరికి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 కాల్ చేయాలని సూచించారు 24 గంటలు పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని అన్నారు. వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో కలసి పోలీస్ అధికారులు సిబ్బంది సమిష్టిగా సమన్వయంతో విధులు నిర్వహించాలి. జిల్లావ్యాప్తంగా చెరువులు కుంటలు, వాగులు, వంకలు, నిండి పొంగి పొర్లుతున్నాయి సంబంధిత

Printed, Published & Owned by V. SAI KRISHNAREDDY, Printed at SAI KRISHNA PRINTERS, Door No. 7-7-86/1, Near Collector Chowk, Adilabad (T.S) 504001 Published at H.No. 1-2-125/1, Pithruchaya Nilayam, Shanti Nagar, Adilabad-504001 (T.S) Editor: V. SAI KRISHNA REDDY, RNINO. TELTEL/2012/44706, CELL:7073352171, Email: akshararekhadaily@gmail.com